# రుణమాఫీ జరగలేదంటూ ఆందోళన

## పిఏసిఎస్‌కు తాళం వేసిన రైతులు

2లో...



నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 26 , సెప్టెంబర్ 2024 16 పేజీలు




# మైనింగ్ శాఖను కీలుబొమ్మలా ఆడిస్తున్న మైనింగ్ మాఫియా

తీగ లాగితే కదులుతున్న డొంకలు

- అక్రమార్కుల గుండెల్లో పరుగెడుతున్న రైళ్ళు
- కాసుల కక్కుర్తి వదలని అధికారులు
- బేరసారాల్లో నిమగ్నమైన మైనింగ్ శాఖ
- కార్యాలయం గడప దాటని అధికారులు
- రాజీ కుదుర్చుకుంటారా .. రాసి పంపమంటారా ..?
- మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాలు బేఖాతర్

2 లో..





# రోగులకు ఉత్తమ వైద్యసేవలందించాలి

*రామన్నపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

ఆసుపత్రులలోని రోగులకు ఉత్తమ వైద్య సేవలందించాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే వైద్య అధికారులకు సూచించారు.బుధవారం నాడు ఆయన రామన్నపేట ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వార్డులన్నింటిని కలియదిరిగి పేషెంట్లతో మాట్లాడారు. వారు ఎలాంటి అనారోగ్య కారణాలపై ఆసుపత్రికి వచ్చింది,ఏ గ్రామాలనుండి వచ్చింది,ఎన్ని రోజులయ్యింది,ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు.వారితో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత కూడా చాలా ముఖ్యమని, తాగేనీరు వేడి చేసి చల్లార్చి తాగాలని, వేడి ఆహారం తీసుకోవాలని, ఎలాంటి అనారోగ్య సమస్యలున్నా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సహాయం పొందాలని, ప్రభుత్వం అన్ని రకాల పరీక్షలు, మందులు అందిస్తుందని అన్నారు.



జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే

2లో...

# ప్రయివేట్ వైద్యం సురక్షితమేనా..!

2 లో..

- ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిబంధనలు బేఖాతరు..!!
- పట్టించుకోని అధికారులు..?

అత్యవసర చికిత్సకు నల్లగొండ జిల్లా కేంద్రం అందుబాటులో ఉంది. ఇక్కడికి మిర్యాలగూడ, దేవరకొండ, భువనగిరి, సూర్యాపేట జిల్లా నుంచి వైద్య కోసం వస్తుంటారు. దీంతో వ్యాపారుల చూపు వైద్య రంగంపై పడింది. మల్టీస్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ పేర్లతో ప్రైవేట్ ఆసుపత్రులు వెలుస్తున్నాయి. వైద్య పరంగా ఎలాంటి అనుభవం లేని వారు సైతం పెట్టుబడులు పెట్టి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు.

ప్రభాతవార్త - నల్లగొండ:






# తూకంలో మోసం

- కిలోకు 100గ్రాముల నుంచి 150 గ్రాముల తరుగు
- ఎలక్ట్రానిక్ కాంటాలతో మరింత దోపిడి
- నష్టపోతున వినియోగదారులు
- తనిఖీలు చేపట్టిన తూనికల, కొలతలశాఖ అధికారులు

2లో...

ఆహార పదార్ధాలు, కూరగాయలు ఇతర సరుకులు కొనుగోలు చేసినప్పుడు కొసరు, మొగ్గు అని అడిగితే వ్యాపారులు కాస్తంత ఎక్కువ తూకం ఇచ్చేవారు. ప్రస్తుతం తక్కెడలు పోయి వాటి స్థానంలో డిజిటల్ కాంటాలు వచ్చాయి. దీంతో పక్కాగా తూక వేస్తున్నారు. ప్రతిదీ బంగరంలా భావిస్తున్నారు. రాళ్ల కాంటాలతో హెచ్చు తగ్గులు ఉంటాయని ప్రతి ఒక్కరికి తెలిసిందే. కాని ఎలక్ట్రానిక్ కాంటాల్లో కూడా వినియోగదారులను ఎక్కువ మోసం చేయవచ్చని జిల్లాలోని కొందరు వ్యాపారులు నిరూపిస్తున్నారు.

ప్రభాతవార్త - నల్లగొండ:



# మైనింగ్ మాఫియా

*భువనగిరి, ప్రభాతవార్త :*

యాదాద్రి జిల్లాలోని మైనింగ్ శాఖలో కొనసాగుతున్న మైనింగ్ మాఫియా అక్రమాలపై ప్రభాతవార్త వరుస కథనాలతో ఉతికి ఆరేస్తుంది. ప్రభుత్వానికి చెందాల్సిన కోట్లాది రూపాయల రాయాల్టిని ఎగనామం పెట్టడమే కాకుండా ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అనధికారిక క్వారీ నిర్వహకుల వైనంపై స్థానిక ప్రజానీకం తీవ్ర ఆక్రోశం వెళ్ళబోసుకుంటున్నారు. ఫలితంగా జిల్లాల్లో కొన్ని క్వారీల వద్ద కనీస ప్రమాణాలు పాటించకపోవడంతో కాలుష్య కోరల్లో సమీప గ్రామాల ప్రజలు విలవిలలాడుతున్నారు. నిత్యం తీవ్ర అనారోగ్యానికి గురవుతున్న ఇటువంటి క్వారీలపై ఉక్కుపాదం మోపాల్సిన కాలుష్య నియంత్రణ మండలి సైతం అటువైపు దృష్టి సారించాల్సిన పాపాన పోలేదు. జిల్లాలో ఖనిజ సంపదను కరగదీయడంతో పాటు ప్రకృతి సంపదలను లూటీ చేస్తున్న వాటిని అరికట్టాల్సిన అధికార యంత్రాంగం కార్యాలయాల గడపలు దాటటం లేదు. కోట్లాది రూపాయల రాయల్టీ, సీనియరేజ్ చార్జీలను ఎగవేస్తూ ప్రభుత్వ నిబంధనలను తృంగలో తొక్కుతున్న క్వారీ నిర్వహకులపై కొరడా జలిపించాల్సిందేనంటూ రాష్ట్ర మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. అయినా యాదాద్రి జిల్లాలో అక్రమ క్వారీల జోలికి వెళ్ళకుండా దొడ్డిదారిన క్వారీ నిర్వహకులతోనే గుట్టుచప్పుడు కాకుండా కాసులకు కక్కుర్తి పడి బేరాసారాలు కుదుర్చుకుంటున్నారని బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. యాదాద్రికి సమీపంలోనే రాజధాని ఉండడంతో మైనింగ్ మాఫియా ఈ జిల్లాలోని ఖనిజ సంపదపై కన్నేసింది. బొమ్మలరామారం మండలంలో సుమారుగా 30 క్వారీలు కొనసాగుతున్నాయి. ఇక్కడ కొన్ని మిల్లులు దొడ్డి దారిన నామమాత్రపు లీజులతో ఒప్పందాలు కుదుర్చుకుని జిల్లా అధికారుల కన్నుసన్నల్లోనే దర్జాగా అక్రమ క్వారీలను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్న అటువైపు సంబందిత శాఖల అధికారులు దృష్టి సారించడం లేదు. ఇదే పరిస్థితి చౌటుప్పల్, పోచంపల్లి మండలాల్లో చోటుచేసుకుంటున్నాయి. మైనింగ్ మాఫియా చేతిలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులపై కొరడా జలిపించాల్సిన అధికారులే కీలు బొమ్మలుగా మారుతుండడంతో అక్రమార్కుల నిర్వహకాలకు అడ్డు, అదుపు లేకుండా పోయాయి. జిల్లాలో సుమారుగా 150 క్వారీలు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు విలువైన ఖనిజ సంపదను అడ్డగోలుగా లూటీ చేయడంతో పాటు ప్రకృతి రమణీయతను కొళ్ళకొడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ప్రధానంగా రెండవ తిరుపతి పుణ్యక్షేత్రం తరహాలో శ్రీయాదగిరి లక్ష్మీనరసింహాస్వామి ఆలయం దినాదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో పరిసర ప్రాంతాల్లోని ప్రకృతిని నిట్టనిలువునా కొళ్ళకొడుతున్న కళ్ళుండి చూడలేని అధికారుల నిర్వహకంపై ఇటీవల ప్రభాతవార్తలో వరుస కథనాలతో ఉతికి ఆరేస్తుంటే ఉక్కుపాదం మోపాల్సిన అధికార యంత్రాంగం సైతం సదరు బాగోతాలు వెలుగులోకి రాకుండా బేరాసారాలు కుదుర్చుకోవాలని పైరవీకారుల పాత్ర పోషిస్తుండడం గమనార్హం. సాక్షాత్తు రాష్ట్ర మూనింగ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రముఖ ఆదాయాన్ని దెబ్బతీయడంతో పాటు నిబంధనలకు తూట్లు పొడుస్తున్న మైనింగ్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలంటూ ఆదేశాలు జారీ చేసిన క్షేత్రస్థాయిలోని అధికారులు మాత్రం మొక్కుబడిగా నోటీసులు జారీ చేస్తూ చేతులు దులుపుకుంటున్న వైనంపై అనేక అనుమానాలు తావిస్తున్నాయి. కాగా .. క్వారీలు నిర్వహించే ప్రదేశంలో డీజీపీఎస్ (డెఫెనెన్షియల్ గ్లోబల్ పొజిషన్ సిస్టం), ఈటీఎస్ (ఎలక్ట్రానిక్ టోటల్ స్టేషన్) సర్వే విధానాల్లో కొలతలు చేయిస్తే అనేక అక్రమ బండారాలు బయటపడే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జిల్లాలో కొనసాగుతున్న క్వారీల నిర్వహణపై నిశ్చష్పక్షంగా విచారణ జరిపిస్తే అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి.

# తూకంలో మోసం...!

*ప్రభాతవార్త - నల్లగొండ:*

**మోదటి పేజి తరువాయి:** సాధారణంగా ఘన పదార్థాలను కిలోలు, గ్రాముల్లో , ద్రవ పదార్థాలను లీటర్లలో కొలుస్తారు. ఘన పదార్థాల కొనుగోలుకు వెళ్తే, ఎలక్ట్రానిక్ ద్రవ పదార్థాల తూకం మోడ్లో ఉంచి తూకం వేస్తున్నారు. కాంటా స్క్రీన్‌పై ఎల్ అనే అక్షరంపై మాత్రం స్టిక్కర్ అతికిస్తున్నారు. వాస్తవానికి కిలో ఘనపదార్థం బరువు 1100గ్రాములు ఉండగా, ద్రవ పదార్థం బరువు 850గ్రాములు మాత్రమే వస్తున్నది. దీంతో కాంటాల్లో ఆప్షన్ను లీటర్ మోడ్లోకి మార్చి ఘన పదార్థాల తూకం వేస్తున్నారు. దీంతో స్క్రీన్‌పై కనిపించేది లీటర్ల తూకంపై కొనుగోలు దారులకు కిలోలుగా చూపించి మోసం చేస్తున్నారు స్క్రీన్‌పై ఎల్ అనే అక్షరంపై కనపడకుండా స్టిక్కర్ వేయడమో..రంగు పూయడమో చేస్తున్నారు. దీంతో వినియోగదారుడు కిలోకు 100 గ్రాముల నుంచి 150 గ్రాముల వరకు నష్టపోతున్నారు. నల్లగొండ జిల్లాలోని ఆయా గ్రామల్లో మాత్రం, చిల్లర దుకాణాలు, చికెన్ షాపులు, కూరగాయల మార్కెట్లపై తూనికల, కొలతలశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. వ్యాపారుల ఇష్టం వచ్చినట్లు తూకాలు వేసి వినియోగదారులను దోచుకుంటున్నారు. తూకంలో తేడా ఉందని వినియోగదారులకు అనుమానం వచ్చినా ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. కొన్ని దుకాణాల్లో సీల్ లేకుండానే ఎలక్ట్రానిక్ కాంటాను వినియోగిస్తున్నారు. మండల కేంద్రాలలో వారానికికోసారి ఏర్పాటు చేసే సంతలో అరిగిపోయిన రాళ్లు,మొద్దు కాంటాలు వినియోగిస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ఈ మోసాలు చిల్లర దుకాణాల్లో మాత్రం భారీ తేడాలు ఉంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాల్సిన అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదు. నామ మాత్రపు తనిఖీలతో సరిపెడుతున్నారు. దీంతో వ్యాపారుల చేతివాటం ప్రదర్శిస్తున్నారు. జిల్లాలో పలు వ్యాపారాల్లో జరుగుతున్న మోసాలకు రహస్యంగా పసిగడుతున్న తూనికలు, కొలతల శాఖ అధికారులు ఎలాంటి ప్రజా ఫిర్యాదు లేకుండా వ్యాపారస్తుల నుంచి నెలవారీ మాములు వసూలు చేస్తున్నారే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక వస్తువు ఉత్పత్తి కాగానే దాని నాణ్యత బరువు ధరను ఖచ్చితంగా ముద్రించాలి. అయితే వస్తువులపై ప్రమాణాలు బట్టి నియమ నిబంధనలు పాటించేవి సగమైతే సగానికి పైగా మార్కెట్‌లో విక్రయానికి సిద్ధంగా ఉన్న వస్తువులపై ఎలాంటి బరువు ధర నాణ్యత వివరాలు లేకుండా మార్కెట్‌లో చలామణి అవుతున్నాయి. అలా మోసాలు జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ప్రతి ఏటా వ్యాపారాలు వాడుతున్న కాంటా తూకం, రాళ్లను తనిఖీ చేసి అధికారులు ముద్రలు వేయాల్సి ఉంటుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో సాగుతున్న మోసాలను అరికట్టడంతో పాటు ప్రతి మూడు నెలలకొకసారి జరిగే జిల్లా, మండల సర్వసభ్య సమావేశాలకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరవుతున్నట్లే తూనికలు, కొలతల శాఖ అధికారులు కూడా హాజరు కావాలి. ఆ శాఖ అధికారులు ప్రజలకు తెలియకపోయిన సర్వసభ్య సమావేశాలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులకైనా తెలుస్తుందని వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు.

# సురక్షితమేనా...!

*ప్రభాతవార్త - నల్లగొండ:*

**మోదటి పేజి తరువాయి:** ప్రైవేట్ ఆసుపత్రులను జిల్లాలోని బడా వ్యాపారులు వైద్యరంగాన్ని వ్యాపార రంగంగా మార్చేశారు. జిల్లాలో మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ పేర్లతో ప్రైవేట్ ఆసుపత్రులు వెలిశాయి. జిల్లా కేంద్రంలో సుమారు 150పైగా ఆసుపత్రులు మొత్తంగా జిల్లా వ్యాప్తంగా 250పైగా ఆసుపత్రులున్నాయి. నూతనంగా ఏర్పాటు అవుతున్న పలు ఆసుపత్రుల్లో సౌకర్యాలున్నా నిపుణులైన వైద్య సిబ్బంది ఉండటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని ఆసుపత్రుల్లో 24గంటలు నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉంటారనే బోర్డులను ఏర్పాటు చేస్తున్నప్పటికి సంబంధిత వైద్యులు లేకపోగా విజిట్ డాక్టర్లు, ఎలాంటి స్పెషలైజేషన్ లేకుండా కేవలం ఎంబీబీఎస్ పూర్తి చేసిన డ్యూటీ డాక్టర్లతోనే వైద్యం అందిస్తున్నారు. చిన్నచిన్న అనారోగ్య సమస్యలు వచ్చినవారు ఆసుపత్రులకు వెళ్లే వారికి అనవసరమైన పరీక్షలు, మందులు రాస్తూ దోపిడికి పాల్పడుతున్నట్లు తెలుసుంది. మరికొన్ని ఆసుపత్రుల్లో సరైన నిపుణులు లేకున్నా రెండు, మూడు రోజులు అడ్మిట్ చేసుకొని అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు రెఫర్ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ ఆసుపత్రుల్లో చేరి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ఆర్‌ఎంపీలు, అంబులెన్స్ డ్రైవర్లను సదరు ప్రైవేటు ఆసుపత్రుల యజమాన్యాలు వారికి కమీషన్లు ఆశగా చూపిస్తూ ఆసుపత్రులకు రోగులను రప్పించుకుంటున్నారు. ఆసుపత్రులకు తీసుకవచ్చే కేసు తీవ్రతను బట్టి వైద్యానికి అయ్యే ఖర్చును బట్టి 10 నుంచి 30శాతం మేర కమీషన్లు ముట్టజెప్తున్నట్లు సమాచారం. ధనార్జనే ధ్యేయంగా కొనసాగుతున్న ఆసుపత్రుల నిర్వాహకులు, కమీషన్లకు కక్కుర్తిపడే ఆర్‌ఎంపీలు, అంబులెన్స్ డ్రైవర్లు చేసే నిర్వాకం వల్ల అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అందక అనేక మంది మృత్యువాత పడుతున్నారు.

నిబంధనలు బేఖాతరు...

ఐపీ సేవలందించే ఆసుపత్రులకు ఏర్పాటు చేయాలంటే విశాలమైన భవనాలు, రోగులకు అన్ని సౌకర్యాలు ఐసీయు, జనరల్ వార్డులు, అత్యవసర సేవలందించే ఆసుపత్రుల్లో అధునాతన సౌకర్యాలతో పాటు వెంటిలేటర్ సౌకర్యాలు అందుబాటులో ఉండాలి. సౌకర్యాలకు తగ్గట్లుగానే క్వాలిఫైడ్ డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండాల్సి ఉంటుంది. చాలా ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కూడా లేకుండా చిన్నచిన్న భవనాల్లో, ఇరుకు గదుల్లో నిర్వహిస్తున్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు కూడా పాటించడం లేదు.

పట్టించుకోని అధికారులు...

ప్రైవేటు ఆసుపత్రుల యజమాన్యాలు నిబంధనలు ఉల్లఘింస్తూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నప్పటికి సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఎదైనా సంఘటన జరిగినప్పుడు రెండు, మూడు రోజులు మాత్రమే హంగామా చేస్తూ ఆ తరువాత పట్టించుకోవడం లేదని సమాచారం. సదరు ఆసుపత్రుల యజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో, వరి ఆగడాలకు అడ్డుకట్ట వేయడంలో అధికారులు నామమాత్రంగా వ్యవహరించడంపై వారికి మాముళ్ల అందుతుండటంతోనే చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలు: డాక్టర్ పుట్ట శ్రీనివాస్, డీఎంహెచ్‌వో నల్లగొండ

జిల్లాలో నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటాం. జిల్లాలో టీమ్‌లను ఏర్పాటు చేస్తాం. త్వరలోనే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులను పరిశీలించి నిబంధనలు పాటించని, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టుకు విరుద్ధంగా నడుస్తున్న, రెన్యూవల్ చేసుకోని ఆసుపత్రులకు నోటీసులను జారీ చేస్తాం వాటిని సరిచేసుకోకుంటే సదరు ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటాం.

# రుణమాఫీ జరగలేదంటూ ఆందోళన

**పిఎసిఎస్‌కు తాళం వేసిన రైతులు**

**ఆందోళన కారులకు నచ్చజెప్పిన పోలీసులు**

**సాంకేతిక లోపం కారణంగా రుణమాఫీ జరగలేదు అంటున్న అధికారులు**

*ప్రభాతవార్త, సూర్యాపేట :*

రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాలయ రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ అమలుకు చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే పలుచోట్ల కొందరు రైతులకు రుణమాఫీ జరగలేదు. కొర్రీలు పెట్టి రుణమాఫీ చేయకపోవడంతో రైతులు పిఎసిఎస్‌ల, బ్యాంకు చుట్టూ తిరుగుతున్న సంగతి తెలిసిందే. జిల్లా కలెక్టర్లకు, సంబంధిత జిల్లా అధికారులకు వినతి పత్రాలు అందజేస్తున్న విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో రుణమాఫీ జరగలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బుధవారం ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. 41 మంది రైతులు రుణమాఫీ జరగలేదంటూ సహకార సంఘం అధికారుల నిర్లక్ష్యం లోపం కారణంగా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ రైతులు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘానికి తాళం వేసి ఆందోళన వ్యక్తం చేశారు. డైరెక్టర్లు సిబ్బందిని కార్యాలయంలో లోపల ఉంచి తాళం వేసి బయట కొంతసేపు నినాదాలు చేసారు. అధికారుల లోపం కారణంగా రుణమాఫీ జరగకుండా జాప్యం జరుగుతుందని విమర్శించారు. కొంతసేపు కార్యాలయం ముందు వాదోపవాదలు జరిగాయి. ఒక దశలో ఘర్షణ వాతావరణం నెలకొంది. సమస్య జటిలం కాకుండా ఉండేందుకు పోలీసులు రంగ ప్రవేశం చేశారు. రైతులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరు కున్నారు. ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం రైతులను పోలీస్ స్టేషన్కు తరలించి జరిగిన సంఘటనపై పూర్వాపరాలు సేకరించారు. రుణమాఫీ జరగకపోవటానికి కారణాలను తెలు సుకున్నారు. రైతులకు న్యాయం జరిగిలా అధికారులతో మాట్లాడుతామని ఆందోళనలను విరమించుకోవాలని సిఐ రజిత రెడ్డి రైతులకు సూచించారు. సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకున్నారు. సాంకేతిక లోపం కారణంగా రుణమాఫీ జరగలేదని సిఈఓ లక్ష్మినారాయణ స్పష్టం చేశారు. రైతులు గతంలో జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. రుణమాఫీ కాని వారికి రుణమాఫీ అయ్యేలా కృషి చర్యలు తీసుకుంటామని సీఈఓ లక్ష్మినారాయణ విలేకరులకు తెలిపారు. సాధ్యమైనంత తొందరలో తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు.

# రోగులకు ఉత్తమ వైద్యసేవలందించాలి : జిల్లా కలెక్టర్

*రామన్నపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

. **మోదటి పేజి తరువాయి:** ఈ సందర్భంగా పేషెంట్లకు అందుతున్న వైద్యం, అందుకు సంబంధించిన మందులను, రికార్డులను పరిశీలించారు. ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలకు సంబంధించి అవసరమైతే సి.ఎస్.ఆర్. నిధుల నుండి మంజూరు చేస్తామని, గర్భిణీల ఓ.పి. ఎక్కువ ఉన్నందున గైనకాలజిస్ట్, రేడియాలజిస్ట్ లను నియమిస్తామని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. పరిశుభ్రత, పారిశుద్యం పెంపొందేలా చర్యలు తీసుకోవాలని, క్లోరినేషన్, బ్లీచింగ్ నిర్వహించాలని, వర్షపునీరు పోయేలా ఇంకుడు గుంత నిర్మించాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అందుకు ముందస్తు చర్యలలో భాగంగా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు.వెంట జిల్లా ఆసుపత్రుల కోఆర్డినేటర్ డాక్టర్ చిన్నానాయక్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఈశ్వర్, తహాశీలుదారు లాల్ బహదూర్ శాస్త్రి, మండల అభివృద్ధి అధికారి యాకూబ్ నాయక్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

# పూర్వ వీఆర్ఎ కుటుంబాలకు న్యాయం చేయాలి

## మండల తహాశీల్దార్‌కు వినతి

*కట్టంగూర్,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

గత టిఆర్ఎస్ ప్రభుత్వం విఆర్ఎల సర్దుబాటు కొరకు ఇచ్చిన జిఓ 81,85,98వలన పదోన్నతి పొంది తక్కువ సర్వీసు చేసి ఎలాంటి మానిటరింగ్ బెనిఫిట్స్ పొందకుండా రిటైర్డు అవుతున్న 55 నుంచి 61వ సంవత్సరాల వయస్సు మధ్యగల పూర్వ విఆర్ఎలకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం మండల తహాశీల్దారు గుగులోతు ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈమేరకు జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు వినతపత్రం అందజేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇప్పటివరకు తెలంగాణ వ్యాప్తంగా 600మంది రిటైర్డు అయ్యారని, వారి స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేయాలని ఆ వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మేడి మల్లికార్జున్,బండారు రాజు, మహేశ్వరం అశోక్,తాటిపాముల నాగరాజు,చెన్నబోయిన నరేష్ తదితరులు ఉన్నారు.

# లైంగిక దాడి చేసి..గొంతు నులిమి హత్య చేసింద్రు

### –హత్య కేసులో ముగ్గురి అరెస్ట్, రిమాండ్
### వివరాలు వెల్లడించిన డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** పెళ్లి విషయమై నిలదీసిన యువతిని..మాట్లాడదామని పిలిపించి గొంతు నులిమి హత్య చేసి అత్మహత్యగా చిత్రీకరించిన హత్య కేసులో బుధవారం ప్రియడితో పాటు అతని తల్లిని, బావను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు వెల్లడించారు.బుధవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ యువతీ హత్య కేసు వివరాలనువెల్లడించారు. దామరచర్ల మండల పరిధికి చెందిన 19 ఏళ్ల యువతిని అదే మండలంలోని పుట్టలగడ్డతండాకు చెందిన రూపావత్ నాగు ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుందామని రెండేళ్లుగా నమ్మిస్తూ..రెండు పర్యాయాలు గర్భవతిని చేసి అనంతరం అబార్షన్ చేయించి నట్లు తెలిపారు. ఈ క్రమంలో సదరు యువతీ తల్లిదండ్రులు ..నాగు ఇంటికి వెళ్లి పెళ్లి గురించి నాగును అయన తల్లి బుజ్జిని అడగగా కట్నం రాదని బుజ్జి, అదే విధంగా సదరుప్రియుడు పెళ్లికి నిరాకరించారు. దీంతో ఈనెల 14న అ యువతీ పుట్టలగడ్డతండాలోని నాగు ఇంటికి వెళ్లి పెళ్లి విషయమై నిలదీసింది.దీంతో గ్రామంలో పరువు పోయిందని భావించిన నాగు అతని తల్లి బుజ్జి, అతని భావ రమావత్ క్రాంతిలు మాట్లాడుదామని అ యువతినితండాలోని మాలోతు దేశ్య వ్యవసాయ భూమి వద్దకు



పిలించారన్నారు. తల్లి బుజ్జిని రోడ్డుపై కాపలా ఉంచి ప్రియుడు నాగు, అతని భావ క్రాంతిలుకలిసి అ యువతిపై లైంగిక దాడి చేసి అనంతరం తల్లి బుజ్జితో కలిసి గొంతు నులిమి అమెను హత్య చేశారన్నారు. ఈ కేసులో రెండు ద్విచక్రవాహనాలు,సెల్‌ఫోన్లు, కండువాను స్వాధీనం చేసుకొని నాగు, క్రాంతి, బుజ్జిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. ఈ కేసులో అనుమానితులుగా భావిస్తున్న రూపావత్ చందు, రంగా, భాష్య, రూపావత్ మణి, శ్రీరామ్‌లపై విచారణ చేస్తున్నట్లు డిఎస్‌పి చెప్పారు.కేసును చేధించిన మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు, వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవిలను డిఎస్‌పి అభినందించారు.

## నేరాలు-దారుణాలు

## మూసి వరదలో కొట్టుకపోయి వ్యక్తి మృతి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



అకస్మాత్తుగా కురిసిన వర్షానికి మూసి వరద ఉప్పొంగడంతో పశువులను కాసేందుకు వెళ్లిన వ్యక్తి చిత్తలూరి గోవర్ధన్(60) నీటిలో గల్లంతై మృత్యువాత పడ్డ సంఘటన బుధవారం మిర్యాలగూడ మండలం కొత్తపేట శివారులో వెలుగు చూసింది. స్థానికులు బంధువులకథనం మేరకు రోజు మాదిరిగానే మంగళవారం పశువులు కాసేందుకు మూసి ఒడ్డుకు వెళ్లిన గోవర్ధన్ పశువులను మేపుతుండగా, అకస్మాత్తుగా వర్షం కురవడంతో ఒక్కసారిగా వరద ఉప్పొంగి, ప్రమాదవశాత్తు అందులో పడి మరణించారు. పశువులు ఇంటికి వచ్చినప్పటికీ మనిషి రాకపోవడంతో పరిసర ప్రాంతాలను వెతికి నప్పటికీ ప్రయోజనం లేకపోగా, బుధవారం ఉదయం పరిశీలించగమూసి నదిలో మృతదేహం లభ్యమైంది. ఈ సంఘటనపై కుటుంబ సభ్యులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ గౌరి శంకర్ తెలిపారు. మృతునికి భార్య, నలుగురు కుమార్తెలున్నారు.నిరుపేదకు చెందిన గోవర్ధన్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అదుకోవాలని మాజీ ఎంపిటిసి అవుల రజితదేవేంద్‌రెడ్డి కోరారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన ముదిగొండ శివశంకర్(42) తండ్రి దయాకర్ బబుధవారం ఆర్‌బి నగర్‌లోని తన షాపులో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. వృత్తిరీత్యా చేనేత కార్మికుడిగా పనిచేస్తున్నట్లు, అతనికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నట్లు తెలిసింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ కుమారస్వామి తెలిపారు.

## ఉప్పలాచారి మృతి బిజెపికి తీరనిలోటు

*బీబీనగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామానికి చెందిన బిజెపి మండల కన్వీనర్ ఉప్పలాచారి మృతి పార్టీకి తీరనిలోటని బిజెపి రాష్ట్ర నాయకుడు గూడూరు నరోత్తంరెడ్డి అన్నారు. ఉప్పలాచారి మృతి పట్ల బుధవారం బిజెపి పలువురు నాయకులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి సమకూర్చిన రూ.10 వేల ఆర్థిక సహాయంను నరోత్తంరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్, మాజీ మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, వెల్లంకి విజయభాస్కర్‌రెడ్డి, బోయపల్లి గోపాల్‌రెడ్డి, కడియం పాండు, శ్రీకాంత్, బత్తుల రమేష్, బర్ల ఐలయ్య, మెరుగు వెంకటేశం, కిషన్, మంద మహేష్, కాటం మైసయ్య, ఉప్పలాచారి, ముగ్దంపల్లి వెంపటి సుదర్శన్, చిన్నరావుపల్లి చారి, భార్గవ తదితరులున్నారు.

## బిఐఎస్ ఆధ్వర్యంలో అవగాహన

*బీబీనగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*




బీబీనగర్ మండలం కొండమడుగు జెడ్పీ ఉన్నత పాఠశాలలో బిఐఎస్ ప్రతినిధి ప్రభాకర్ ఆద్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ సురేందర్‌రెడ్డి, భువనగిరి ఎంఇఓ పి.నాగవర్ధన్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాద్యాయులు ఉమాదేవి, ప్రతిమ తదితరులున్నారు.

## సంస్థాన్‌నారాయణపురం ఎంఇఓగా గోళి శ్రీనివాస్

**సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** సంస్థాన్ నారాయణ పురం మండల విద్యాధికారిగా సర్వేల్ జెడ్పీ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గోళి శ్రీనివాస్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్య క్రమంలో జిహెచ్ఎంలు రమాదేవి, ఉదయ, ఉషా, హనుమంతు, ఎంఆర్‌పిలు తదితరులున్నారు.



## ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



జనసంఘ్ వ్యవస్థాపకులు స్వర్గీయ పండిట్ దీన్‌దయాల్‌జీ జయంతి వేడుకలను బుధవారం ధర్మోజిగూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్య క్రమంలో బిజపి మండల నాయకులు పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, గునుగంటి స్వామి, పిసాటి దామోదర్‌రెడ్డి, రవీంరద ; లింగస్వామి, కృష్ణారెడ్డి, నర్సి రెడ్డి, లింగారెడ్డి, పి.లింగారెడ్డి, పెద్దులు, శ్రీశైలం, రవీందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, శంకరయ్య, మల్లికార్జున్, వెంకట్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, శబరి, శివ, సత్తిరెడ్డి, శ్రీకాంత్, యాదగిరి తదితరులున్నారు.

## టి.పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌ను సత్కరించిన చౌటుప్పల్ నాయకులు



**చౌటుప్పల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** తెలంగాణ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షునిగా నియమితులైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను బుధవారం చౌటుప్పల్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముప్పిడి సైదులుగౌడ్, కొండూరు వెంకన్నలు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో తగరం నాగరాజు, బత్తుల లింగస్వామి తదితరులున్నారు.

## మల్లికార్జున ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా వేడుకలు

**చౌటుప్పల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** చౌటుప్పల్‌లోని మల్లికార్జున ఉన్నత పాఠశాలలో స్వచ్ఛా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం చిన్నారులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విజేతలకు మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, స్థానిక కౌన్సిలర్ సందగళ్ల విజయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది రేణుకుమార్, వార్డు అధికారి ధనమ్మ, బిల్ కలెక్టర్ మల్లికార్జున, పాఠశాల కరస్పాండెంట్ మారెపల్లి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్ ఎస్‌హెచ్ఓ మన్మదకుమార్‌కు ఉత్తమ పోలీస్ అవార్డు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్‌కు ఉత్తమ పోలీస్ అవార్డును బుధవారం డిజిపి జితేందర్, లా అండ్ ఆర్డర్ డిజిపి మహేష్ భగవత్‌ల చేతుల మీదుగా అందుకున్నారు. మన్మదకుమార్ ఉప్పల్ మహిళా పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓగా పనిచేసిన సమయంలో ప్రజలకు అందించిన సేవలను పరిగణలోకి తీసుకుని అవార్డును అందించారు. కాగా ఉత్తమ అవార్డును అందుకున్న సందర్బంగా పలువురు మన్మదకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కంఠ మహేశ్వర స్వామి ఉత్సవాల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**చౌటుప్పల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి సురమాంబ దేవిలా కళ్యాణ మహోత్సవం పోస్టర్లను మాజీ సర్పంచు పబ్బు రాజుగౌడ్, కుల పెద్ద ఒరుగంటి శ్రీనుగౌడ్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మునుకుంట్ల సుధాకర్‌గౌడ్, కాలగోని శ్రీధర్, పొట్లపల్లి శివ శంకర్‌గౌడ్, బుర్ర స్వామి, సందగల్ల శేఖర్, మునుకుంట్ల రాజు, దర్శన్, బుర్ర శివకుమార్, కాలగోని అశోక్, పబ్బు శ్రీనివాస్, విజయ్, మహేష్ తదితరులున్నారు.

# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

కోదాడ ప్రభాతవార్త:

పట్టణంలోని పెద్ద చెరువు అలుగు వద్ద చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నం కోదాడలోని అనంతగిరి రోడ్‌కు చెందిన గుడిమళ్ల సతీష్(32) అనే అతడు చేపలు పట్టటానికి గానూ తన భార్య అపర్ణ, బావమరిది జంపాల భద్రయ్య మరికొందరితో కలిసి అనంతగిరి రోడ్‌లో గల కోదాడ పెద్ద చెరువు వద్దకు వెళ్లారు. అక్కడ కరెంట్ పోల్ కరెంట్ తీగ తగిలించి మరొక చివర కరెంట్ వైర్ చేతిలో పట్టుకుని చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి పడిపోగా, అది చూసిన భార్య, బావమరిది భద్రయ్య మరికొందరు కలిసి కోదాడలోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మధ్యాహ్నం సతీష్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య అపర్ణ ఫిర్యాదు మేరకు కోదాడ టౌన్ ఏఎస్ఐ కేపీ చారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మల్ రెడ్డి రోశమ్మ మృతి బాధాకరం

మునగాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మల్ రెడ్డి ప్రతాపరెడ్డి మాతృమూర్తి మాల్ రెడ్డి రోశమ్మ మృతి బాధా కరమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో ప్రతాప్ రెడ్డి నివాసం నందు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందిన రోశమ్మ మృత దేహంపై పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోశమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు సుంకర అజయ్ కుమార్, తాడువాయి సొసైటీ చైర్మన్ తొగరు సీతారాములు, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ఎల్‌పీ రామయ్య, మండల ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, కట్టా సతీష్, గౌని శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణ పనులతో రాకపోకలు బంద్

మునగాల ప్రభాతవార్త:



బ్రిడ్జి నిర్మాణ పనులతో రాకపోకలు బంద్ అయిన సంఘటన మండల పరిధిలోని గణపవరం వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మునగాల మండల కేంద్రము నుండి గణపవరం బ్రిడ్జి దగ్గర వాగు రాకపోకలకు ఇబ్బందికరంగా మరి మూడు మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం ఇదే రహదారిపై వెళ్తున్న క్రమంలో రాకపోకలు ఇబ్బందులు పలుర్ వాహనదారులకు తీవ్ర ఆటంకం కలిగిస్తుంది. బ్రిడ్జి నిర్మాణం పనులు నడుస్తున్న క్రమంలో బ్రిడ్జి మీదుగా కనీసం టూ వీలర్ వెహికల్స్ రావడానికి కూడా ఇబ్బందికరంగా ఉంది. చుట్టూ మండలాల రైతులు, ప్రజలు, వ్యాపారస్తులు, విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే మట్టి పోసి బ్రిడ్జి మీదుగా వచ్చే విధంగా చూడాలని సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు ఆర్‌అండ్‌బి అధికారులను కోరారు.

# నష్టపరిహారం చెల్లించాలి

**నడిగూడెం,సెప్టెంబర్25,ప్రభాతవార్త :** వర్షాలకు, వరదలకు వరిపైర్లు మునిగిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయినందున పరిహారం మంజూరు చేయాలని బీఆర్ఎస్ నాయకులు అనంతుల ఆంజనేయులు కోరారు. ప్రభుత్వం ఎకరానికి రూ.10వేలు నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదని అన్నారు. రుణమాఫీ కూడా ఎంతోమంది అర్హులకు వర్తించలేదని అన్నారు. కొర్రీలు పెట్టడంతో అర్హులైన రైతులు రూ.2లక్షల రుణమాఫీకి దూరమయ్యారని అన్నారు. వర్షాలకు, వరదలకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం అంచనా వేసి నేటికి పరిహారం చెల్లించకపోవడం అన్యాయమన్నారు. పరిహారం మంజూరు చేసేంతవరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని అన్నారు.

# మున్సిపల్ కార్మికుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా

కోదాడ ప్రభాతవార్త:



మున్సిపల్ కార్మికుల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల కొరకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కోదాడ మున్సిపాల్టిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్మికులందరూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ సందర్భంగా వైద్యులు కార్మికులందరికీ వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రమాదేవి, వైద్యులు విజయ్ కుమార్, జోష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, మున్సిపల్, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత కుటుంబాల సర్వేలో అవకతవకలు

కోదాడ ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మండల పరిధిలోని తొగర్రాయి గ్రామం ముంపుకు గురై పంట పొలాలు దెబ్బతినడంతో పాటు పలు కుటుంబాలు ఇళ్ళు కోల్పోయి వీధిన పడ్డాయి. ప్రభుత్వం బాధితులకు నష్టపరిహారాలను ప్రకటించిన నేపథ్యంలో తొగర్రాయి గ్రామంలో వరద బాధితుల సర్వే సక్రమంగా జరగకపోవటంతో 150 మంది బాధితుల పేర్లు జాబితాలో లేవంటూ సదరు బాధితులు బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. బాధితుల జాబితాలో పేర్లు లేనందున ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం తమకు అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విషయాన్ని తెలుసుకున్న ఎంపీడీవో రామచంద్రరావు తొగర్రాయి గ్రామానికి చేరుకొని బాధితులతో మాట్లాడారు. మరొకసారి గ్రామంలో దరఖాస్తులు స్వీకరించి సర్వే చేయించి వాస్తవ బాధితుల జాబితా తయారు చేసి పైఅధికారులకు పంపి బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాల బోయిన అంజయ్య, గూడెపు లక్ష్మీ కారంగుల కోటేశ్వరి, యాద రమేష్, యాద వేణుగోపాలరావు, వేనేపల్లి వెంకటేశ్వరరావు, తూముల వెంకన్న, గుండపనేని మట్టపల్లి రావు, నష్టపోయిన గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



**కోదాడ ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని కాంగ్రెస్ నాయకుడు కాసాని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని కూచిపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆయన తన సొంత ఖర్చులతో స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి చదువుతోపాటు క్రీడలలో సైతం ఆసక్తిని పెంచుకొని రాణించాలన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం పెంపొందుతుందన్నారు. విద్యార్థులకు టీషర్ట్స్, క్రీడా సామాగ్రిని ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు

**నడిగూడెం,సెప్టెంబర్25,ప్రభాతవార్త** :మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో బుధవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామ వీధుల్లో చెత్తా, చెదారాన్ని తొలగించారు. మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. దోమల బెడద తీవ్రంగా ఉండడంతో దోమల నివారణ మందులను పిచికారి చేశారు. పాఠశాల ఆవరణలో గడ్డి మందు స్ప్రే చేశారు. ఎక్కడ కూడా చెత్తాచెదారం లేకుండా పంచాయతీ కార్యదర్శి దగ్గరుండి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

నడిగూడెం,సెప్టెంబర్25,ప్రభాతవార్త :



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు పోలీసు శాఖ, విద్యా శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. గురుకుల పాఠశాల కరివిరాల మోడల్ స్కూల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 300ల మంది కార్య క్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వ హించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విజయ్‌నాయక్, ఎస్సై అజయ్‌కుమార్ మాట్లాడుతూ .. మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచాలన్నారు. మాదకద్రవ్యాలతో కలిగే అనార్థాలను ప్రజలకు వివరించాలన్నారు. మాదకద్రవ్యాలతో నేటి యువత పెడమార్గాలను అవలంభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్‌లు పాల్గొన్నారు.

# సామూహిక అక్షరాభ్యాసాలు

నడిగూడెం,సెప్టెంబర్25,ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం పోషణ మాసంలో భాగంగా పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీలకు సీమంతాలు చేశారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. అన్నప్రాసన్న కార్యక్రమాలు నిర్వహించారు. పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. పోషణ అభియాన్ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరిత, ఐసీడీఎస్ అధికారులు అంగన్‌వాడీ టీచర్‌లు కొండలమ్మ, సవిత, కవిత, స్వర్ణ, శకుంతల, తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు ఉద్యమించాలి

నడిగూడెం,సెప్టెంబర్25,ప్రభాతవార్త :



మండలంలోని సిరిపురం గ్రామంలో ఆ పార్టీ గ్రామశాఖ మహాసభ బుధవారం జరిగింది. భద్రమ్మ అధ్యక్షతన జరిగిన సభలో మండల సీపీయం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులంతా హక్కుల సాధనకు ఉద్యమించాలన్నారు. పోరాటాల ఫలితంగా ఉపాధి హామీ చట్టం వచ్చిందన్నారు. పేద ప్రజలకు అండగా సీపీయం నిలబడి సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తుందని అన్నారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలన్నారు. గ్రామశాఖ కార్యదర్శిగా పసుపులేటివెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగమణి, సుజాత, వెంకన్న, గోపి, కాశీం, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ




# వసూళ్ల పేరుతో ఆరోగ్యశ్రీ ఈ-కెవైసీ

...గ్రామ పంచాయతీ ఆవరణలో తతంగం

...అధికారులు అండదండలతో ఆరోగ్యశ్రీ కార్డు ఈ-కేవైసీ

..ఆరోగ్యశ్రీ ,రేషన్ కార్డుల లింకు పేరుతో వసూళ్ల దందా





**చింతపల్లి,25సెప్టెంబర్,ప్రభాతవార్త:** గతంలో ఆరోగ్యశ్రీ ఈ-కెవైసీ చేసుకోకుండా తెలంగాణలో మిగిలిన లబ్దిదారులను ఈ-కెవైసీ చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను కోరిన విషయం విదితమే.అయితే నిబంధనలకు విరుద్ధంగా చింతపల్లి మండల కేంద్రంలో దప్పు చాటింపు వేయించి గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం రాజీవ్ ఆరోగ్యశ్రీ ఈ-కెవైసీ డిజిటల్ కార్డుల కొరకు రేషన్ కార్డు,ఆరోగ్యశ్రీ కార్డు లింకు చేసుకోవాలంటే ప్రజలనుండి 50 రూపాయల చొప్పున వసూలు చేయడం జరిగింది.దీంతో లబ్దిదారులు ప్రభుత్వం ద్వారా వచ్చి 50 ఎందుకు వసూలు చేస్తున్నారని ప్రశ్నించగా, పంచాయతీ కార్యదర్శిగానీ,ఈ కెవైసీ చేస్తున్నవారుగానీ సరైన సమాధానం ఇవ్వకపోగా గత ఏడాది ఇచ్చిన ఆర్డర్ కాపీ చూపించారు. దీంతో ప్రజలు వచ్చినవారు అసలా..నకిలీనా అనే సందిగ్ధంలో పడిపోయారు. సంబంధిత అధికారులు సరైన సమాధానం ఇవ్వలేకపోవడంతో ప్రజలు బిత్తర పోయారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ఈ-కెవైసీ కార్డులకు సంబంధించి రేషన్ కార్డు , ఆరోగ్యశ్రీ కార్డు లింక్ చేసుకోవాలని, ఈ విషయంలో గ్రామ పంచాయతీలలో క్యాంపులు నిర్వహించి ఈ కెవైసీలు చేయాలని ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేవు.ఓపెన్ సైట్ ద్వారా ఇప్పటి వరకు ఆ విషయంలో రాష్ట్రంలో ఈ కెవైసీ చేసుకోని వారు చేసుకోవాలని చేసుకోవల్సిందిగా చెప్పారేతప్ప గ్రామాలలో క్యాంపులు నిర్వహించి ఈ కెవైసీ చేసుకున్నవారి వద్దనుండి డబ్బులు వసూలు చేయాలని ఎక్కడా చెప్పలేదు.ఆయుష్మాన్ భారత్,ఆరోగ్యశ్రీ సంబంధిత స్మార్ట్ ఐటి వర్క్ ఆర్డర్ల అమౌంట్ కట్ అవుతుందని ఎక్కడా చెప్పలేదు.రాష్ట్ర ప్రభుత్వ పథకమైన ఆయుష్మాన్ భారత్‌తో గత ప్రభుత్వ హయాంలో అనుసంధానం చేయడం జరిగింది.కాగా ఆ సమయంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుకు కుటుంబ సభ్యులు ఎంతమంది ఉన్నారో అందరూ ఈ -కెవైసీ చేసుకోవాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పటి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డులో ఈ6కెవైసీ చేసుకోకుండా మిగిలిపోయినవారిని చేసుకోవాలని ఆదేశించిందేతప్ప గ్రామాలలో క్యాంపులు నిర్వహించి లబ్దిదారుల వద్దనుండి పైసలు వసూలు చేయమని ఎక్కడా చెప్పలేదు. సంబంధిత అధికారులు పూర్తి విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉపాధీ హామిలో నీటి సంరక్షణకు సంబందించిన పనులను చేపట్టాలి

-మండలంలో పశువులపాక పనులను పరిశీలించిన

-ఉపాధిహామి రికార్డులు పరిశీలన,సిబ్బందితో సమీక్ష సమావేశం

--విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవు

-దేవరకొండ క్లస్టర్ ఎపిడి బాలకృష్ణ






**పెద్దఅడిశర్లపల్లి,సెప్టెంబర్25,ప్రభాతవార్త:** మండలంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధీహామి పథకంలో రైతులకు అవగాహన కల్పించి వారి భూములలో ఎక్కువగా నీటి సంరక్షణ పనులను గుర్తించాలని దేవరకొండ క్లస్టర్ ఎపిడి బాలకృష్ణ అనా న్నరు,బుదవారం నాడు మండలంలోని అన్ని గ్రామాలలో పశువులపాక కోసం గుర్తించిన పనులను ఆయన పరిశీలించడం జరిగింది,అనంతరం మండల పరిషత్ అభివృద్ది కార్యలయంలోని ఉపాధిహామి రికార్డు లను పరిశీలించి వారు సంతృప్తిని వ్యక్తం చేశారు, ఉపాధిహామి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడతూ ఉపాధిహామి పథకం క్రింద నీటి నిల్వలకు సంబంధించిన పనులను మండలంలో ఎక్కువగా చేపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని అన్నారు,కురిసిన ప్రతి నీటిబొట్టును భూమిలో ఇంకింపజేయాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం చాలా పథకాలు తీసుకవచ్చిందని అన్నారు,ఈ పథకం క్రింద చేయవలసిన పనులు పారంపాండ్, నీటి నిల్వ కట్టడాలు,చెక్ డ్యాములు,ఊట కుంటలు, ఫిష్‌పాండ్స్, అమృత్ సరోవర్,డిసిల్టింగ్,మ్యాజిక్ సోక్ పిట్లు,కమ్యూనిటి పిట్లు వంటి పనులను ప్రజలకు అవగాహన కల్పించి చేపట్టాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎపివో శ్రీనివాస్ దేవరకొండ క్లస్టర్ టిఏ జహీర్, ఈసీ, నాగేంద్రచారి, టిఏలు గిరిబాబు,దశరథరెడ్డి,అలివేలు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సెలవుల్లో వెళ్లుతున్నట్లు పంచాయతీ కార్యదర్శుల వినతిపత్రం

పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబర్25,ప్రభాతవార్త:



మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సామూహిక సెలవుల్లో వెళ్లనున్నట్లు కార్యదర్శులు బుధవారం నాడు ఎంపిడివోకు వినతిపత్రం అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో గ్రామపంచాయతీలలో ఆర్థిక సమస్యలు,ఉన్నతాధికారుల సస్పెండ్‌లను నిరసనగా మండలంలోని 31 గ్రామపంచాయతీలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు అందరూ సామూహికంగా సెలవుల్లో వెళ్లనున్నట్లు వారు తెలిపారు,ప్రత్యేకాధికారుల పాలనలో గత ఫిబ్రవరి నుంచి గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నుంచి నిధులు రాకున్న సొంత డబ్బులతో పనులు చేయిస్తూ గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నట్లు వారు తమ ఆవేదనలు వ్యక్తం చేశారు,జిల్లా యంత్రాంగం నుంచి తమకు ఎలాంటి సహకారం అందకపోగా సస్పెన్షన్‌కు గురిచేస్తూ,మెమోలు ఇచ్చి మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నట్లు వారు ఆరోపించారు, నల్లగొండ జిల్లాలో సస్పెండ్ చేసిన కార్యదర్శులను,తొలగించిన ఒపిఎస్‌లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి,గ్రామపంచాయతీలలో తొమ్మిది మాసాలుగా ఖర్చు చేసిన డబ్బులను వెంటనే విడదల చేయాలని,పాత గ్రామ పంచాయతీలో ఖర్చు చేసిన డబు ్బలు సంబందించిన కార్యదర్శులు తీసుకోనేందుకు పంచాయతీరాజ్ నియమాల ప్రకారం సర్క్యులర్ ఇవ్వాలని,తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని గ్రామపంచాయతీ స్పెషల్ ఆడిటను,యంఎస్‌ఓలు మాపై చేసి బెదిరింపులు లేకుండా మాకు మంచి వాతావరణం కల్పించాలని వారు కోరారు,అందరూ ఉద్యోగులు మాదిరిగా ఎదురుచూసే విధంగా ఉండాలని వారు డిమాండ్ చేశారు,పై సమస్యలు పరిష్కరించే వరకు మండలంలో సామూహిక సెలవులు కొనసాగించడం జరుగుతుందని వారు తెలిపారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఏఎమ్మార్పీ మోటర్ మరమ్మత్తు పూర్తి... ఏకేబీఆర్‌లోకి నీటి విడుదల

-నాలుగు మోటర్ల ద్వారా 2400 క్యూసెక్కులు



**పెద్దఅడిశర్లపల్లి,సెప్టెంబర్25,ప్రభాతవార్త:** ఏఎమ్మార్పీ నాలగో మోటర్ మరమ్మత్తులు పూర్తి కావడంతో అధికారులు మంగళవారం రాత్రి నీటి విడదలను ప్రారంభించారు, జిల్లాలో తాగునీరు అవసరాల నిమిత్తం ఉదయ సముద్రాన్ని నింపేందుకు ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వకు నాలుగు మోటర్‌ల ద్వారా 2400క్యూసెక్కులు విడదల చేయగా ప్రధాన కాల్వకు 1250 క్యూసెక్కులు,జంట నగరాలకు 520 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు,ప్రస్తుతం ఏకేబీఆర్ రిజర్వాయర్ నీటి మట్టం 241.75ఎఫ్‌ఆర్‌ఎల్‌కు చేరుకుంది,ఇందుకు అక్రమంగా నీటినీ తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ అధికారులు హెచ్చరిస్తున్నారు, ఈ కార్యక్రమంలో జెకో సీఈ మంగేష్‌కుమార్,జెకో అధికారులు పాల్గొన్నారు.

## గిన్నిస్ బుక్‌లోకి దేవరకొండ వాసి

ప్రభాతవార్త - నల్లగొండ :



క్రొచ్చెట్స్ తయారీలో గుండా సంతోషి గిన్నిస్ బుక్‌లో చోటు దక్కింది. విశాఖపట్నంకు చెందిన మహిళా మనోవికాస్ క్రాఫ్ ్ట అండ్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే క్రొచెట్స్ తయారీలో ఈ అవకాశం లభించింది. గుండా సంతోషి దేవరకొండ పట్టణానికి చెందిన వీరమల్ల కృష్ణయ్య కుమార్తె గత ఏడాది నవంబర్ నుంచి ఈ ఏడాది ఆగస్టు వరకు మొత్తం 450మంది చిన్నారులు, యువతులు, మహిళలు, వృద్ధులతో కలిపి అతి తక్కువ సమయంలో 58,112 క్రోచెట్ స్క్వేర్స్‌ను గుండా రూప బృందం తయారు చేశారు. విశాఖపట ్నం వెంకోజీపాలెం చందన మోహన్‌రావు ఫంక్షన్‌హాల్‌లో వీటిని ప్రదర్శించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లండన్ ప్రతినిధి స్వప్నిల్ దంగారికర్ పరిశీలించి లార్జెస్ట్ డిస్ప్లే ఆఫ్ క్రొచెట్ స్క్వేర్స్‌గా గిన్నిస్ రికార్డ ్‌ను ధ్రువీకరించారు. ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డులో దేవరకొండ అమ్మాయి గుండా సంతోషి దక్కడం ఎంతో గౌరవప్రదమని దేవరకొండకే వన్నె తెచ్చిన మహిళగా పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## హోరా హోరీగా కొనసాగుతున్న క్రీడా పోటీలు

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 25:

భగత్‌సింగ్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాగర్ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో బాల బాలికల కబడ్డీ పోటీలు హోరా హోరీగా కొనసాగుతున్నాయి. కబడ్డీ పోటీల్లో ఫైనల్లో బాలుర మైనార్టీ గురుకుల, తిరుమలగిరి జెడ్‌పీహెచ్‌ఎస్, బాలికల బీసీ గురుకుల తుమ్మడం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం హాలియా పాఠశాలలు తలపడనున్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎమ్ కృష్ణమూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, ఉపాధ్యాయులు పీడీ వెంకట్‌రాంరెడ్డి, డొనిమిక్, రాము, నరేష్, రాజేష్, గిరి, రమేష్, కోటేష్, రమేష్, పరమేష్, సురేష్, మంగ్యా నాయక్, జయకృష్ణా, పరమేష్, రవి, చందు, జానీ, వర్షిత్ పాల్గొన్నారు.



# గాంధీజీలో స్వచ్ఛ సర్వేక్షణ్-2024







..పర్యావరణం,పరిశుభ్రతపై అవగాహన

**చండూరు,25సెప్టెంబర్,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం ఉదయం చండూరు మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో రాబోయే గాంధీ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 17నుండి అక్టోబర్ 2 వరకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో భాగంగా నిర్వహించిన స్వచ్ఛ తెలంగాణ- స్వచ్ఛ చండూరు కార్యక్రమంలో విద్యార్థులకు పర్యావరణం, పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు విద్యార్థులచే స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఎస్ స్వచ్ఛతా హీ సేవా అక్షర ఆకారంలో విద్యార్థులు ప్రదర్శించిన మానవహారం చూపరులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశనుండే అందరూ మంచి అలవాట్లను నేర్చుకోవాలని,పర్యావరణాన్ని పరిరక్షించాలని, మన చుట్టుపక్కలవారికి కూడా స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని తెలిపారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని రోగాలకు దూరంగా ఉండవచ్చని ఆయన సూచించారు. ప్లాస్టిక్‌ను నిషేధంచాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ ఎం.అరవింద్‌రెడ్డి, వార్డు అధికారులు పూంచంద్రరావు, భిక్షం,బిఎల్ కలెక్టర్ మహేష్, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి,కందుల కృష్ణయ్య, పులిపాటి రాధిక, విజయకుమారి, చంద్రశేఖర్, గణేష్, యాదయ్య, యాదగిరి,ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.




## సిపిఎం మండల కార్యదర్శిగా ధనుంజయగౌడ్

*చండూరు రూరల్,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*



సిపిఎం చండూరు మండల కార్యదర్శిగా జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చండూరు మండల కేంద్రంలో జరిగిన మండల మహాసభలో ఆయన మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారిపై రోడ్డు అధ్వాన్నంగా తయారైందని , వెంటనే రోడ్డు మరమ్మ త్తులు చేపట్టాలని అన్నారు. అర్హులైన నిరుపేదలకు రేషన్‌కార్డులు ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు ఇంతవరకు అమలు చేయలేదని అన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిలలకు,చేనేత కార్మికులకు కొత్త ఫించన్లు మంజూరు చేయాలన్నారు.డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించాలని, చర్లగూడెం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి నిధుల కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ మహా సభలో పలు సమస్యల పరిష్కారాన్ని కోరుతూ తీర్మానం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన,పోరాటాలు చేపడతామని, అందుకు ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు.

## పోషణపై అవగాహన

*చండూరు రూరల్,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*



చండూరు మండలంలోగల చామలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.సుజాత ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పోషక మాసం సందర్భంగా 11నుంచి 18 సంవత్సరాల ఆడపిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు సమతుల ఆహారం తీసుకోవాలని ,వారు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు తప్పకుండా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రతి రోజు సీజనల్‌వారిగా దొరికే పండ్లు తినాలని సూచించారు.ప్రతి రోజు పాఠశాలలో ఇచ్చే రాగిజావ తప్పనిసరిఇగా తీసుకోవాలని అన్నారు.అనంతరం కిశోర బాలికలకు పాఠశాలలో రక్త పరీక్షలు నిర్వహించి ప్రతి విద్యార్థి ఆకు కూరలు చిరు ధాన్యాలు తీసుకునేవిదంగా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.పద్మావతి,ఎం.ఆంజనేయులు,కారింగు ఆంజనేయులు, పి.సౌజన్య,కె.సురేష్,సిహెచ్ స్వర్ణలత,జె.రాములు, జి.శ్రావణ్ కుమార్, అంగన్వాడీ టీచర్లు ఎం.రజని,ఎ.హేమావతి, ఎంఎల్‌హెచ్‌పి సంతోష,ఏఎన్ఎం ఎం.లక్ష్మమ్మ,ఆశ సునంద,అనిత,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కనుమూరి బాలప్రదీప్‌కు ఘననివాళులు

*కట్టంగూర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



సాందీపని స్కూల్ వ్యవస్థాపకులు కనుమూరి బాలప్రదీప్ 13వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కుటుంబసభ్యులు, విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు బాలప్రదీప్ సేవలను కొనియాడుతూ ఆయన జ్ఞాపకార్థం రూ.30వేల విలువచేసే ఫర్నీచర్‌ను విద్యార్థులకు అందజేశారు. ఈకార్యక్రమంలో సందీపని కరస్పాండెంట్ పోగుల రాములుగౌడ్, కనుమూరి ప్రేమలత, పూర్వ విద్యార్థులు బత్తిని నాగరాజుగౌడ్,మన్నెం వెంకటేష్, పెద్ది సతీష్‌గౌడ్, సిద్దగోని మల్లేష్‌గౌడ్, రెడ్డిపల్లి శంకర్,యర్కల వేణు, పులకరం లోకేష్,పొడిచేటి శేఖర్, యర్కల రాజు, ఉపాధ్యాయులు గట్టిగొర్ల యాదగిరి, ఎం.సంపత్, రేణుక, మంగ,మహేశ్వరి, ఆకాంక్ష, గీత, రాధ, జ్యోతి, పావని,శివాని పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్ దారుణం

### తక్షణమే ఉపసంహరించుకోవాలి



**కట్టంగూర్,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త** తెలంగాణలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ ఉద్యోగం చేస్తున్న పంచాయతీ కార్యదర్శులను ఆడిట్ పేరుతో సస్పెన్షన్ల చేయడం ఎంతో దారణమని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ తక్షణమే విధి నిర్వహణ నుంచి తొలగించిన పంచాయతీ కార్యదర్శులను విధుల్లోకి తీసుకోవాలని, 9నెలల నుంచి ఖర్చుచేసిన కార్యదర్శులకు తక్షణమే బిల్లులు చెల్లించేవిధంగా చూడాలని, ఆడిట్ పేరుతో వేధింపులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘు: నాయకులు కె.పెద్దయ్య, జి.శ్రీనివాస్‌రెడ్డి, సిహెచ్ లింగస్వామి, వడ్లకొండ అశోక్‌గౌడ్, ఉం.ఉపేందర్, సిహెచ్ యామిని, సిహెచ్ శంకర్, యన్.సురేష్‌కుమార్, టి.సాయికృష్ణ, s.శ్రీనివాస్‌రెడ్డి, టి.జయసుధ, జి.రేణుక, ఎం.భవానీ, జి.అనిల్, టి.యాదయ్య, కె.ప్రసన్నవాణి, యస్.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు


**డిండి, సెపెంబర్ 25 ప్రభాతవార్త** మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ హై స్కూల్ 8,9,10వ తరగతుల బాలికలకు 32 మందికి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల స్పెషల్ ఆఫీసర్ సాయిబాబా మాట్లాడుతూ బాలికలు బలమైన పోషకాహారం తీసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సూపరిండెంట్ డానియల్,అంగన్వాడి సూపర్వైజర్ రమణ,పల్లె దవఖాన డాక్టర్ సరిత, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## దీన్ దయాల్ జయంతి వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

పండిట్ దీన్ దయాల్ జయంతి వేడుకలను బుధవారం నారాయణపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి దీన్ దయాల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజు, బచ్చనగోని దేవేందర్, జక్కలి రాజు, భాస్కర నర్సింహా, నందగిరి జగత్‌కుమార్, గొల్లూరి యాదగిరి, వెంకటేవం, బూస శ్రీనివాస్, వెలిజాల శ్రీను, గిరిబాబు, నర్సింహా, విజయ్, వెంకటేశం తదితరులున్నారు.



## డిండి ఎంఈఓగా గోప్యానాయక్

*డిండి,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త*



జడ్పిహెచ్ఎస్ చెరుకుపల్లి హెడ్మాస్టర్‌గా విధులు నిర్వర్తిస్తూ ఎఫ్ఏసీ ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టారు ఇస్లావత్ గోప్యానాయక్. ఆయన ఇంతకు ముందు ఎంఈఓ పనిచేసిన సామ్య నాయక్ యుపిఎస్ పోలేపల్లి స్కూల్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది సరిత, సైదులు, అంబిక, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదివి డాక్టరేట్ స్థాయికి

## ఉస్మానియా నుండి డాక్టరేట్ పొందిన వల్లాల వాసి



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** నల్లగొండ జిల్లా శాలిగైరారం మండలం, వల్లాల గ్రామానికి చెందిన నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన గుండ్లపల్లి శంభయ్య చంద్రమ్మల కుమారుడు గుండ్లపల్లి సుధాకర్ కు ఉస్మానియా యునివర్సిటీ జియాలజీ విభాగం నుండి పిహెచ్‌డి డాక్టరేట్ పట్టా ప్రధానం చేసింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య ఐ .పాండురంగారెడ్డి పర్యవేక్షణలో "స్టడీస్ ఆఫ్ ది గ్రౌండ్ వాటర్ క్వాలిటీ ఆఫ్ ది కట్టంగూర్ సబ్-బేసిన్ ఫ్రమ్ ది నల్గొండ డిస్ట్రిక్ట్ తెలంగాణ స్టేట్, ఇండియా " అనే అంశంపై పరిశోధించి తన పరిశోధన పత్రాన్ని సమర్పించి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. కట్టంగూరు ప్రాంతంలో రైతులు అధిక మొత్తంలో రసాయన క్రిమిసంహారక మందుల వినియోగం, మరియు పరిశ్రమల వ్యర్థాలు భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నట్లు, ఫ్లోరైడ్ సైతం నిక్షిప్తమైనట్టు తన పరిశోధనను వివరించారు. భూగర్భ జలాల పెంపునకు చెక్ డ్యాములు మరియు ఇంకుడు గుంతల తో పాటు రసాయన వ్యఆర్థలను శుద్ధి చేయడంతో పాటు ఉపరితల జలాలను వినియోగించి ఫ్లోరిన్ నివారించాల్సిన అవసరాన్ని వివరించారు. సుధాకర్ తన పూర్తి విద్యాభ్యాసాన్ని ప్రభుత్వ పాఠవాల మరియు కళాశాలలో చదివి అనంతరం ఎన్జీ కళాశాలలో లెక్చరర్‌గా సేవలందించి ప్రస్తుతం మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీగా సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా యునివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. అలువాల రవి , ఓఎస్‌డి ప్రొ. కె. అంజిరెడ్డి, ప్రిని స్పల్ డా॥కె. ప్రేమ్ సాగర్, హెచ్‌ఓడి డా॥కె. మధు సుధన్ రెడ్డి, డా॥మద్దిలేటి, డా॥మచ్చేందర్, డా॥ఆంజనేయులు, వెంకటేశ్, బొడ్డు వీరస్వామి తదితరులు అభినందించారు.




# మండల నూతన విద్యాశాఖ అధికారిగా ఎ. రాజేంద్రప్రసాద్

**కేతేపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** కేతేపల్లి మండల నూతన విద్యాశాఖ అధికారిగా ఏ. రాజేంద్రప్రసాద్ కేతేపల్లి నూతన ఎంఈవోగా నియామకం కాబడి నందున బుధవారం బాధ్యతలు స్వీక రించారు. ఈసందర్భంగా ఆయన మాటా ్లడుతూ మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



# టంగుటూరి వెంకన్న అధ్యక్షతన పదవ మహాసభ

*కేతేపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:*



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కాసనగోడు గ్రామశాఖ పదవ మహాసభ మంగళవారం రాత్రి కామ్రేడ్ టంగుటూరి వెంకన్న అధ్యక్షతన జరిగినది ఈ మహాసభలకు సిపిఐఎం జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, సిపిఐఎం సీనియర్ నాయకులు లకపాక రాజు హాజరైనారు. ఈ మహాసభలను ఉద్దేశించి చిన్న వెంకులు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం రజాకార్ సైన్యాల చేతిలో చిత్రహింసలకు గురై అసువులు బాసిన అమరవీరుడు కామ్రేడ్ పసునూరి వెంకట్‌రెడ్డి పుట్టిన ఊరు ఈ కాసనగోడు అటువంటి వీరుని గ్రామంలో మనశాఖ మహాసభ ఈనాడు జరుపుకుంటున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇతరపార్టీ ఎమ్మెల్యేలను తన పార్టీలో చేసుకొనేందుకు చేసే ప్రయత్నాలు చొరవ ప్రజా సమస్యల పరిష్కారంలో చూపడం లేదన్నారు. విభజించి జమిలీ ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసి అధ్యక్షతరహపాలనలో పరి పాలించాలనే చూస్తున్నారు. ఈ మహాసభలో నూతన కార్యదర్శిగా టంగు టూరి వెంకన్న, సహాయ కార్యదర్శిగా చెరుకు రమేష్, ఏకగ్రీవంగా మహా సభలు ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు సత్తయ్య, జడ వెంకన్న, నర్సయ్య, సతీష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛద కోసం ఠాగూర్ విద్యార్థుల ర్యాలీ

*చిట్యాల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:*




స్వచ్ఛ సర్వేక్షన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈనెల 17 నుండి అక్టోబర్ రెండవ తేది వరకు పట్టణ కేంద్రాలలో నిర్వహించబడుతున్న స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన ఠాగూర్ విద్యాలయంకు చెందిన విద్యార్థిని విద్యార్థులు బుధవారం రోజున పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కనకదుర్గ సెంటర్‌లో మానవహారాన్ని ఏర్పాటు చేశారు. పట్టణాన్ని గ్రీన్‌సిటీగా తయారు చేయడానికి పట్టణ పౌరులు తమ వంతు కృషి చేయాలని పాఠశాల ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నమ్ముల ఆనంద్ కుమార్, బత్తుల కన్నయ్య తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన వడ్డేపల్లి సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి దాతలు అండగా నిలిచారు. స్థానిక జ్వాలా యూత్ అసోసియేషన్ సభ్యులు పోగు చేసిన రూ. 20,600 నగదును అతని భార్య పార్వతమ్మకు బుధవారం అందించి ఔదార్యం చాటుకున్నారు. యూత్ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు వలిగొండ సురేష్, ఉపాధ్యక్షులు పొలిమెర నవీన్, సభ్యులు హెచ్చు స్వామి, సైదులు, మహేష్, రవి, రాజు, గణేష్, శ్రావణ్, గాంధీ, వెంకటేష్, పరమేష్, కుమార్, జగదీష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంఈఓ ఘన సన్మానం

*చిట్యాల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:*



చిట్యాల మండల విద్యాదికారిగా మండల నోడల్ అధికారి పానుగోతు సైదా నాయక్ నియమితులైన సందర్భంగా పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంచరకుంట్ల సుధాకర్‌రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చిట్యాల జెడ్పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, గుండ్రాంపల్లి ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి, బాదం బిక్షపతి, అంబటి సత్తయ్య తదితరులు ఉన్నారు.

# ఎంఆర్‌పి కంటె ఎక్కువ అమ్మితే చర్యలు

*కేతేపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:*

వ్యాపారస్తులు తమ దుకాణాలలో ఎంఆర్‌పి కంటే ఎక్కువ అమ్మితే చర్యలు తీసుకుంటామని నల్లగొండ తూనికల, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ వి. శ్రీనివాసులు తెలిపారు. కేతేపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో దుకాణాలలో వున్న కాంటాలను తనిఖీ చేసి స్టాంపింగ్ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యాపారస్తులు తమ కాంటాలను కాలపరిమితి ప్రకారం స్టాంపింగ్ చేసుకోవాలని సూచించారు. వినియోగదారులకు ఎంఆర్‌పి ధరలతో నాణ్యమైన సరుకులు అమ్మాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, సిబ్బంది సైదులు, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# పూలమాల వేసి నివాళులర్పించిన ధైద రవీందర్

**కేతేపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** మాజీ సర్పంచ్ ఏళ్ళ అశోక్‌రెడ్డి మాతృమూర్తి ఏళ్ళ సుమతమ్మ ఇటీవల మృతి చెందడంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు.



# జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలి

*చిట్యాల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:*



చిట్యాల మున్సిపాలిటీలో పనిచేసిన కార్మికులకు అందరికీ జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలని పిఆర్‌పిఎస్ నూనె వెంకటస్వామి జిల్లా కలెక్టర్ మరియు లోకల్ బాడీ మెడిసిన్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇష్టానుసారంగా కొంతమందికి మాత్రమే వేతనాలు పెంచిన అధికారులపై చర్య తీసుకోవాలని వినతి ద్వారా కోరారు. జీవో 60 ప్రకారం ప్రతి సంవత్సరం 30శాతం జీతాలు పెంచాలని గత మూడు సంవత్సరాలుగా జీతాలు పెరగని మున్సిపల్ కార్మికులకు తక్షణం రూ. 26వేలు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ వరకల గోపాల్, మారగోని శ్రీనివాస్ గౌడ్, నాగిల్ల యాదయ్య తదితరులు ఉన్నారు.

# పరీక్షల ఫీజులు చెల్లింపు గడువు 17 వరకు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని కళాశాల పరిధిలో నిర్వహించనున్న డిగ్రీ 3 మరియు 5 సెమిస్టర్‌ల పరీక్ష ఫీజులను అక్టోబర్ 17లోగా చెల్లించాలని పరీక్షల నిర్వహణ అధికారి డా॥ఊపేందర్ రెడ్డి తెలిపారు. 100 రూపాయల ఆలస్య రుసుముతో అక్టోబర్ 19 వరకు చెల్లించవచ్చని ఆయన వివరించారు.

# సకాలంలో వైద్య సేవలు అందించి రోగాల నివారణకు కృషి

## - మున్సిపల్ చైర్మన్ ప్రకాష్

నేరేడుచర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని వర్గాల ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించి రోగాల నివారణకు కృషి చేయాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్అన్నారు. ఆయన బుధవారం మున్సిపాల్టీ పరిధిలోని రామాపురం బస్తీ దవాఖానాను తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ బస్తీ దవాఖానాలో రోగులకు ప్రైవేట్ వైద్యశాల కన్నా మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. దవాఖానాలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి డాక్టర్ సాయిరాంను అడిగి తెలుసుకున్నారు. దవాఖానాలో సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నట్లు మందులు కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి సరఫరా కావడం లేదని వైద్యాధికారి సాయిరాం, చైర్మన్ ప్రకాష్ దృష్టికి తీసుకురాగా డిఎంహెచ్వో కోటాచలంతో ఫోనులో మాట్లాడారు. త్వరలో బస్తీ దవాఖానాకు సరిపడా సిబ్బందిని నియమిస్తామని, మందులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని డిఎంహెచ్వో హామీ ఇచ్చినట్లు తెలిపారు. దవాఖానాలో నీటి సౌకర్యం లేక



ఇబ్బందులు పడుతున్నట్లు వైద్యాధి కారి తెలపడంతో వెంటనే మున్సిపల్ సిబ్బందితో బోర్ నుండి వాటర్ ట్యాంకుకు నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొణతం చిన వెంకటరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ తదితరులున్నారు.

# తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని ధర్నా, రాస్తారోకో

తిరుమలగిరి 25 ప్రభాతవార్త

తిరుమలగిరి గ్రామంలో బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేయాలని గత రెండె గంటలపాటు 200 మందితో రాస్తారోకో నిర్వహించారు. బస్ డిపో నిర్మాణం చేసినట్లయితే తుంగతుర్తి ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందని ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుందని బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థంతో పాటు ఆర్టీసీ కూడా అధిక లాభాలు చేకూరుతాయని వారు అన్నారు. ఇక్కడ డిపో ఏర్పాటు చేయాలని గతంలో అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని ఆ పోరాటాల ఫలితంగానే తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేయడం జరిగింది. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేయనట్లయితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తిరగబడి సరైన గుణపాఠం చెప్పుతారని అన్నారు. సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు ఈ ప్రాంతం మీద ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే తిరుమలగిరిలో ఏర్పాటు చేయాలి. ఇక్కడ అనేక మంది పిల్లలు విద్యార్థులు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు కొన్ని వేల మంది రోజుకు ప్రయాణించేటువంటి వనరులు తిరుమలగిరికి మండల కంద్రంలో ఉన్నవి అందుకని ప్రజా అవసరాల దృష్ట్యా ఈ ప్రాంతంలో డిపో ఏర్పాటు చేయాలి. ఈ



కార్యక్రమంలో డిపో సాదన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య, పాష, సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా నాయకులు కందుకూరి సోమయ్య, సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి ప్రవీణ్, పోరెళ్ల లక్ష్మయ్య, చిలకల రమేష్, లింగయ్య, మాజీ సర్పంచ్ సోమయ్య, మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల శ్రీధర్, మాజీ సర్పంచ్ యాకుబ్ నాయక్, బిసి సంఘం రాష్ట్ర నాయకులు తన్నీరు రాంప్రభు, మేడబోయిన యాదగిరి. కడారి లింగయ్య, నలుగూరి రమేష్, యాదగిరి, దుస్స రాంమూర్తి, గంటా సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30 నుండి మట్టపల్లిలో పవిత్రోత్సవాలు

మఠంపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి మహాక్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి భక్త ప్రహ్లాద సహిత యోగానంద శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి ప్రయష్చిత దీక్షగా వైఖానస శాస్త్రానుసారం ఈ నెల 30వ తేది నుండి అక్టోబర్ 3 వరకు పవిత్రోత్స వాలు జరగనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్కుమార్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 రోజు ల పాటు జరగనున్న పవిత్రోత్స వాలకు ఆలయంలో ప్రత్యే క పూజా కార్యక్రమాలు జరగనున్నట్లు భక్తులు పెద్ద సంఖ్యలో పవిత్రోత్సవాల్లో పాల్గొననున్నట్లు వారు తె లిపారు. ఈనెల 30న సోమవారం సాయంత్రం 7 గం.లకు ప్రార్దనాసూక్త పఠనం, శ్రీస్వామివారి అనుజ్ఞ స్వీకారం, విశ్వక్సేనారాధన,



పుణ్యహావచనం, అఖండదీపారాధన, పంచగవ్య ఆరాధన, రుత్విగ్వరణం, దీక్షాధారణ, రక్షాబంధనం, మేధినిపూజ, మత్స్యంగ్రహణం, అంకురారోపణ కార్యక్రమాలతో పవిత్రోత్స వాలు ప్రారంభమై అక్టోబర్ 3న బుధవారంతో ఉత్స వాలు ముగుస్తాయని వారన్నారు. ముత్తారం గ్రామానికి చెందిన ఆగమ ప్రవర బొర్రా వాసుదేవాచార్యులు యాజ్ఞిక నిర్వహణతో ఈ కార్యక్రమాలు జరగనున్నట్లు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించాలని కోరారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య

మఠంపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు మట్టపల్లిరావు, విజయ్కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి న ర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పొట్టిమర్రి వద్ద గంగకు పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

## -కృతజ్ఞతలు చెప్పిన రైతులు, మండల ప్రజలు

రాజాపేట ప్రభాతవార్త:




రాజాపేట మండలం పొట్టిమర్రి, కాల్వపల్లి, చల్లూరు గ్రామాల వద్ద గంధమల్ల ప్రాజెక్టు నుండి సాగునీరు కొరకు వదిలిన నీళ్లను బుధవారం పరిశీలించి పూజ నిర్వహించిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు రాజాపేట మండల ప్రజలు రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ దామోదర్, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, రాయపేట మండల యువజన విభాగం అధ్యక్షులు ఇంజ నరేష్, కల్లెం పాండు గౌడ్, బల్ల యాదేశ్, పాముకుంట కాంగ్రెస్ నాయకులు రంగ నరేష్ గౌడ్, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు, రైతులు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

## -జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజాపేట మండలంలో అన్ని గ్రామాలలో బీజేపీ సత్తా చాటాలని సభ్య త్వాల నమోదును పరిశీలిస్తే నమ్మకం రుజువు కానుందని యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన రాజాపేటలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాసోజు సంపత్, పొన్న సంతోష్, ఎక్కలదేవి శ్రీహరి, గౌటే రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు రైతుల ప్రత్యేక కృతజ్ఞతలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం పొట్టిమర్రి వాగు నుండి రఘునాథపురం గ్రామానికి కాలువ ద్వారా నీళ్ళని మళ్లించిన బీర్ల ఐలయ్యకి బుధ వారం పలువురు రైతులు కృత జ్ఞతలు చెప్పారు. దీని ద్వారా రఘునాథపురంలో ఉండే పోల్క మ్మ కుంట లచ్చమ్మ కుంట బీరప్పకుంట దిగువ ఇతర కుంటలు నిండే దిశగా కృషిచేసిన ఎమ్మెల్యేకి రఘునాథపురం రైతుల పక్షాన గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీ ఈటెల రాజేందర్‌ను కలిసిన గుంటి మధుసూదన్ రెడ్డి బృందం

రాజాపేట ప్రభాతవార్త:



రాష్ట్ర సర్పంచ్ల సంఘం నాయకులు హైదరాబాద్లోని మ ల్కాజ్గిరిలో ఎంపీ ఈటెల రా జేందర్ని బుధవారం కలిసి తమ సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ల సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# యువజన ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు

**- కార్యాచరణను రూపొందిస్తున్న అధికారులు**

**- పాల్గొనే కళాకారులు వివరాలను జిల్లా కార్యాలయంలో అందజేయాలి**

**- ఈ నెల 28న ప్రారంభం**

ప్రభాతవార్త, సూర్యాపేట:

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభగల యువ కళాకారులు ఉన్నారు. వివిధ కలలో రాణించేందుకు ప్రతిభ ఉన్నప్పటికీ వారిని ప్రోత్సహించే నాధుడే కరువయ్యారు. సరియైన ప్రోత్సాహం అందిస్తే యువ కళాకారులు అందనంత ఎత్తుకు ఎదుగుతారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది కళాకారులు ఉన్నారు. అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. ఏమాత్రం అవకాశం దొరికిన అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేసేందుకు యువ కళాకారులు ముందుకు సాగుతున్నారు. యువ కళాకారులు ముందుకు సాగుతున్నారు. యువ కళాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు గాను ఈ నెల 28 నుంచి యువజన ఉత్సవాలను నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాటు చేస్తుంది. ఈ మేరకు అధికారులు ప్రణాళిక బద్ధంగా కార్యాచరణను రూపొందించి అమలు చేసేందుకు సిద్దమవుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా యువజన ఉత్సవాలు ఈ నెల 28న ప్రారంభం కానున్నాయి. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉత్సవాలు నిర్వహించనున్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభను చాటిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారు. రాష్ట్రస్థాయిలో మొదటి స్థానము సాధించిన వారిని జాతీయస్థాయికి పంపించనున్నారు. యువజన ఉత్సవాల్లో 15 నుంచి 29 సంవత్సరాల వయసులోపు ఉన్నవారు మాత్రమే పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు. జిల్లా యువజన క్రీడల శాఖ రూపొందించిన నియమ నియమావళి ప్రకారం ఈ ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈ ఉత్సవాలు జరుగుతాయి. జిల్లా స్థాయిలో పాల్గొనేవారు వారి పేరు, వయస్సు, ఆధార్ కార్డు, చిరునామా, చరవాణి సంఖ్య, ప్రదర్శన పేరు తదితర వివరాలను జిల్లా కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. జానపద పాటలలో పది మందితో కూడిన బృందం పాల్గొనాల్సి ఉంటుంది. జానపద పాటలు మాత్రమే పాడాలి. అందుకు సంబంధించి వాయిద్య పరికరాలు పాల్గొనే వారే తెచ్చుకోవాల్సి ఉంది. యువతి యువకులు వేరువేరు బృందాలుగా పాల్గొనాలి. జానపద నృత్యానికి సంబంధధించి పదిమంది సభ్యులు తప్పనిసరిగా ఉండాలి. 15 నిమిషాల పాటు జానపద నృత్యంలో ప్రదర్శన చేయాల్సి ఉంటుంది. ప్రత్యక్షంగా పాడిన పాటలకు నృత్యం చేయాల్సి ఉంది. రికార్డు పాటలకు అనుమతి లేదు. వాయిద్య పరికరాలు పాల్గొనే వారే తెచ్చుకోవాలి. అదేవిధంగా ఎంపిక చేసిన అంశంపై హిందీ, ఆంగ్ల భాషల్లో మూడు నిమిషాలకు మించకుండా మాట్లాడాలి. వెయ్యి పదాలకు మించకుండా 60 నిమిషాల్లో రచన చేయాలి. రచన అభ్యంతరంగా అస్పష్టంగా కులం, మతం, జాతి, వర్గాన్ని కించపరిచేలా ఉండకూడదు. అదేవిధంగా ఒక్కొక్కరు ఒక పోస్టర్ తయారు చేసేందుకు అర్హులు. పోస్టర్ను ఏ 3 షీట్‌లో మాత్రమే 90 నిమిషాల్లో పూర్తి చేయాలి. తయారు చేసిన పోస్టర్ ఏ కంపెనీ, సంస్థకు సంబంధించినది ఉండకూడదు. 20 నుంచి 30 నిమిషాల్లో తగిన శీర్షిక పెట్టాలి. పాస్టర్ తయారీకి సంబంధించి సామాగ్రిని అభ్యర్థులే తెచ్చుకోవాలి. ఒక్కొక్కరు రెండు ఫోటోలు తెచ్చుకోవాలి. చరవానిలో తీసిన ఫోటోలు తెచ్చుకోవాలి. చరవానిలో తీసిన ఫోటోలు కూడా అనుమతిస్తారు. ఫోటోను వివరించే ఉప శీర్షిక 20 నుంచి 30 పదాలతో ఉండాలి. ఫోటో సైజ్ 01 ఎంబికి తక్కువ కాకుండా 02 ఎంబికి ఎక్కువ కాకుండా ఉండాలి. రాష్ట్ర యువజన క్రీడల శాఖ సూచించిన నియమ నిబంధనల మేరకు యువజన ఉత్సవాలను నిర్వహించనున్నారు. మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉండడంతో అధికారులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పాల్గొనే కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. పోటీల్లో పాల్గొనేలా చైతన్య పరుస్తున్నారు. ప్రతి సంవత్సరం యువజన ఉత్సవాలు నిర్వహించటం సర్వసాధారణం. నేటి యువత నైపుణ్యాలను కలిగి ఉన్నప్పటికీ వాటిని సరైన మార్గంలో ఉపయోగించడం లేదు. యువజన ఉత్సవాలను నిర్వహించినప్పుడు నైపుణ్యాలను ప్రదర్శిస్తే రాష్ట్ర, జాతీయస్థాయిలో గుర్తింపు పొందవచ్చు. ఈ క్రమంలోనే యువత ఈ కార్యక్రమాన్ని వినియోగించుకునేందుకు సంసిద్ధమవుతుంది. కళాకారుల కలలు సరైన ప్రోత్సాహం లేక మరుగున పడిపోతున్నాయి. యువజన ఉత్సవాల నిర్వహణ సందర్భంగా మరోసారి వారి కలలను వెలికి తీయవచ్చు. ఏది ఏమైనాప్పటికీ యువజన ఉత్సవాలు నిర్వహణతో యువతీ యువకులకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఓటర్ నమోదుకు నోటిఫికేషన్

**- ఈ నెల 30న నోటిఫికేషన్ విడుదల**

**- డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా విడుదల**

**- ఓటర్ల నమోదుకు నవంబర్ 6 తుది గడువు**

ప్రభాతవార్త, సూర్యాపేట:

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు ఈ నెల 30న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పదవీకాలం ముగింపు గడువు దగ్గర పడుతుంది. 2025 మార్చి 29న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పదవీ కాలము మూవీ అని ఉంది. ఈ నేపథ్యంలో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల సంఘము ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటు నమోదు ప్రక్రియ రెండు రకాలుగా చేసుకునేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఆఫ్ లైన్ లో ఫామ్ 19 ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఓటర్ నమోదుకు నవంబర్ ఆరవ తేదీ తుదిగడుగా ఎన్నికల సంఘం ఆదేశించింది. అక్టోబర్ 16న ఒకసారి, 25వ తేదీన మరోసారి ఓటు నమోదుకు నోటీసును ఎన్నికల అధికారులు జారీ చేయనున్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఓటు నమోదు చేసుకోవాల్సిందే. గతంలో దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయుల సైతం తిరిగి ఫ్రెష్‌గా మరోసారి ఓటు నిమిత్తం దరఖాస్తు చేసుకోవాల్సిందే. గతంలో ఉన్న జాబితా అప్పుడు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికకు మాత్రమే పరిమితం అవుతుంది. తిరిగి జరగబోయే ఎన్నికకు కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకోవాల్సిందే. ఈసారి ఉపాధ్యాయ ఓటర్ల సంఖ్య పెరగనుంది. ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో పాటు యూనివర్సిటీలలో పనిచేసే ఉపాధ్యాయులంతా ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటు నమోదు చేసుకోవచ్చు. అదేవిధంగా నిబంధనల ప్రకారం ప్రైవేట్ టీచర్లు కూడా ఓటు నమోదు చేసుకోవచ్చు. సర్వీసు రిజిస్టర్‌లో వరుసగా మూడు సంవత్సరాల పాటు పేర్లు నమోదు అయ్యి ఉండి వేతనాలు బ్యాంకు ఎకౌంటు ద్వారా పొందుతూ పిఎఫ్ కట్ అయ్యే ప్రైవేట్ టీచర్లు ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చు. ఈ నెల 30న ఓటర్ నమోదు ప్రక్రియ ప్రారంభమై నవంబర్ 6 ముగియనుంది. నవంబర్ 23న ముసాయిదా ముఆసయిదా ఓటర్ల జాబితా ప్రకటిస్తారు. ఆ తర్వాత అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ 30న తుది ఓటరు జాబితా ప్రకటిస్తారు. 2025 ఫిబ్రవరిలో ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుంది. 2025 మార్చి 29తో ఎమ్మెల్సీ పదవీ కాలము ముగుస్తుంది. అంతకుముందే ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా అందుకు అనుగుణంగా ఎన్నికల సంఘము ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహించనుంది. ప్రస్తుతము వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సింరెడ్డి పనిచేస్తున్న సంగతి తెలిసిందే. ఆయన పదవీ కాలము దగ్గర పడుతుండడంతో ముందుగా ఓటర్ల నమోదుకు ఈ నెల 30న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఆ తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి ఎమ్మెల్సీ ఎన్నిక జరపనున్నారు.

# వానకాలం ధాన్యం కోనుగోలుకు మిల్లర్లు సిద్ధం కావాలి

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** ఈ సంవత్సరం వానకాలం ధాన్యం కోనుగోలుకు మిల్లర్లు సిద్ధం కావాలి అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన తన చాంబర్‌లో రైస్ మిల్లర్లతో వానాకాలం ధాన్యం కొనుగోలు, కష్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) పై సమీక్ష నిర్వహించారు. నల్గొండ జిల్లాలో కష్టం మిల్లింగ్ రైస్ ఇప్పటివరకు 90 శాతం పూర్తయిందని తక్కిన 10 శాతాన్ని ఈ వారం రోజులలో పూర్తి చేయాలని లేనట్లయితే పూర్తి చేయని వారిని డిఫాల్టర్లుగా గుర్తించి వచ్చే సీజన్‌లో ధాన్యం కేటాయింపు చేయడం జరగదని స్పష్టం చేశారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా సిఎంఆర్ 70 శాతం ఉండగా నల్గొండ జిల్లాలో 90 శాతం సిఎంఆర్‌ను పూర్తి చేయడం జరిగింది. రానున్న సీజన్‌లో సన్న ధాన్యం సైతం కొనుగోలు చేసేందుకు మిల్లర్లు సిద్ధం కావాలని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలులో ఏలాంటి అవకతవకలు జరగకుండా అక్రమాలకు పాల్పడకుండా కొనుగోలు చేయాలని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్, నల్గొండ రైస్ మిల్లర్ల జిల్లా సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# భూ సేకరణ పెండింగ్ పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** వివిధ ప్రాజెక్టుల కింద భూ సేకరణ, పునరావాస కేంద్రా పనులకు సంబంధించిన పెండింగ్ పనలను ప్రాధాన్యత క్రమంలో విభజించుకోని పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పునరావాసా కేంద్రాలు, భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహంచారు. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల మంత్రులు ఎస్ఎల్‌బిసి వద్ద ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించిన విషయం విధితమే. సమీక్షలో భాగంగా అన్ని ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలన్న మంత్రుల ఆదేశాల మేరకు బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా ప్రాజెక్టుల కింద రిజర్వాయర్లు తదితర చోట్ల ఆర్ అండ్ ఆర్ పనులు అలాగే భూ సేకరణ కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోని వేగవంతం చేయాలని చెప్పారు. ఉదయ సముద్రం సర్వేకు ప్రత్యేకించి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడిని ఆదేశించారు. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పెండింగ్ అవార్డు పనులను పూర్తి చేయాలని అదేవిధంగా పెండ్లిపాకల కింద పెండింగ్‌లో ఉన్న భూ సేకరణను సైతం త్వరగా పూర్తి చేసి అవార్డు పాస్ చేయాలని చెప్పారు. అంతేకాక గొట్టిముక్కల కింద అవార్డు పాస్ చేయడం జరిగిందని పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వల కింద చెల్లింపులు చేయాల్సినవి వెంటనే చేయాలని డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అవార్డు పాస్ చేయాలని జాతీయ రహదారి కింద భూములు కోల్పోయిన వారికి నష్ట పరిహారం త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డిఎఫ్ఓ రాజశేఖర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్డివోలు, ప్రాజెక్టు అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# గీతా కార్మిక సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నకిరేకల్ 25 ప్రభాతవార్త



నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నకిరేకల్ కట్టంగూర్ కేతేపల్లి మండలాల గీత కార్మికులకు నకిరేక్ పట్టణంలోని కాటమయ్య గుడికి దగ్గరలోని తాటికల్ రోడ్‌లో తాటి చెట్లు ఎక్కి ట్రైనర్లకు డెమో శిక్షణ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ట్రైనర్ సహకారంతో నకిరేకల్‌లో సేఫ్టీ మోకులు ఎలా ఉపయోగించాలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ స్టేషన్ అధికారి మద్దెల మల్లయ్య, బిసి సంక్షేమ అధికారి సంజీవ, నకిరేకల్ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య, వెంకటరమణ, సీతారాములు, కొండ వెంకన్న, వెంకట్‌గౌడ్, యాదయ్య, పరుశరాములుచ వెంకటనారాయణ, రవి, యాదగిరి గౌడ్, వెంకటేశ్వర్ వెంకటగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి. షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**నకిరేకల్ 25 ప్రభాతవార్త** నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా గుడి కళ్యాణ మండపంలో నకిరేకల్ పట్టణ మరియు వివిధ గ్రామాలకు చెందిన 54 లబ్ధిదారులకు, చిట్యాల మండలంకి చెందిన 05 లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వేముల వీరేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ చైర్మెన్ ఇన్‌చార్జి మురారిశెట్టి ఉమారాణి, మండల రెవెన్యూ అధికారి, స్థానిక కౌన్సిలర్లు లక్ష్మినారాయణ, వీరు సనిల్, గాజుల సుకన్య శ్రీనివాస్, చెవ్వుగాని శ్రీనివాస్‌గౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి

**బకాయిలో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి**

**-మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ డబ్బీకార్ మల్లేష్,**

మిర్యాలగూడ, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో గాడి తప్పిన విద్యారంగం మార్పు కావాలని, కాంగ్రెస్ రావాలని గొప్ప ఉపన్యాసాలు చేసిన తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గర ఉన్న విద్యాశాఖనే సరైన మార్గంలో నడవకుంటే మిగతా శాఖల పని ఏ విధంగా ఉంటుందని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డబ్బీకార్ మల్లేష్ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ అధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టినదీక్షను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్, జిల్లా కార్యదర్శి శంకర్‌తో కలిసి విద్యార్థులకు పూల దండలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం ఇప్పటి వరకు పూర్తి చేయలేదని, ఎస్సి,ఎస్టి,బిసి, మైనార్టీ గురుకుల పాఠశాలలకు సొంతభవనాలు నిర్మించాలని, దామరచర్ల కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు ప్రహారిగోడ, కళాశాల భవనాలు పూర్తి చేయాలన్నారు.వేములపల్లి ఆదర్శ పాఠశాల, కళాశాల హాస్టల్‌లో మాడ్గులపల్లి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థులను తీసుకొచ్చి ఈ విద్యార్థులను ఆదర్శకళాశాల విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బకాయిలో ఉన్న 8వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు తక్షణమే విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు



పెంచాలన్నారు. మిర్యాలగూడలో స్థానిక ఎమ్మెల్యే గురుకుల పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేయడంఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో అద్దె భవనాల్లో నడుస్తున్న ఎస్సి,ఎస్టి, బిసి, మైనార్టీ గురుకుల పాఠశాలల విద్యార్థులకు సుమారు 12వేల కోట్లు అద్దె చెల్లిస్తున్నారని, ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెంచాలని, ఈనెల 27న హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ వద్ద జరిగే విద్యార్థి మహాగర్జనకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరైవిజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మూడావత్ జగన్, కుర్రా సైదానాయక్, పట్టణ కార్యదర్శి న్యూమన్,ప్రసన్న, మండలాల కార్యదర్శులు వీరన్ననాయక్, పుట్ట సంపత్, నవదీప్, శ్రీకాంత్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన వైస్ చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం

మోటకొండూర్ (ప్రభాతవార్త):



ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంలో కల్లుగీత వృత్తిలో పుట్టి నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తున్న కల్లుగీత కార్మిక సంఘం నాయకులైన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, డైరెక్టర్లు తండ పాండురంగం గౌడ్, సిల్వర్ బాలరాజ్ గౌడ్, ఇల్లందుల మల్లేశం గౌడ్‌లు నూతన పాలకవర్గంలో డైరెక్టర్లుగా ఎన్నికైన సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాములు పాల్గొని మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తూ కల్లుగీత వృత్తి సమస్యలపై పనిచేస్తున్న నాయకులకు పదవులు ఇవ్వడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ గౌడ్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కోల వెంకటేష్ గౌడ్, జిల్లా నాయకులు కొమ్ము గాని దశరథ గౌడ్, మండల అధ్యక్షులు బొడిగె బిక్షపతి, మండల నాయకులు గాజుల బాలరాజు, కల్లెం యాదగిరి, గాధగాని వెంకటేష్, పచ్చిమట్ల రమేష్, గుండ్లపల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌బిఐ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాలలో ఘనంగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

**-ఆదర్శ పాఠశాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు**

భువనగిరి (ప్రభాతవార్త):





ఆర్‌బిఐ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌బిఐ జనరల్ మేనేజర్ అనుజ్ రంజన్, డిజిఎం జగదీశ్ కుమార్, ఏజిఎం గోమాతి, జిల్లా ఎల్‌డిఎం శివరామకృష్ణ మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుల, విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి పరిసరాల పరిశుభ్రత, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. అనంతరం కళబృందం చేత బ్యాంకింగ్ ప్రొడక్ట్ అయినా ప్రధానమంత్రి సురక్ష బీమా, ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు ఆఫీసర్ వంశీ, సాయి, ఫైనాన్సియల్ లీటరసి సీనియర్ కౌన్సిలర్ నాగరాజు, నవీన్, మాధవి, శ్రీశైలం, రాము, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రదాత డాక్టర్ రమాదేవి వెంకట్‌యాదవ్ అభినందనీయులు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)

స్వయం కృషితో వైద్య విద్యలో ప్రవేశం కొరకు అర్హత సాధించిన నాకు విద్యాభ్యాస ఖర్చులు అందించిన డాక్టర్ రమాదేవివెంకట్‌యాదవ్‌అభినందనీయులని వైద్య విద్యార్థి కొండగొర్ల సుమంత్ తెలిపారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మంచిర్యాలజిల్లా కోటపల్లి మండలం రొయ్యలపల్లి గ్రామానికి చెందిన తాను వైద్య విద్య ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించి ఆర్థిక ఇబ్బందులతో చదువు ముందుకుసాగించలేని తరుణంలో నాకు డాక్టర్ రమాదేవివెంకట్‌యాదవ్ ఆర్థిక చేయూతనందించి హన్మకొండలోని ప్రతిమ రియల్టీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు ఎంబిబిఎస్ ప్రథమ సంవత్సరం పూర్తి చేసినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరానికి ఆమె తమవంతు సహకారం అందిస్తున్నట్లు ఆశిస్తున్నానని తెలిపారు.

# నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

గుండాల (ప్రభాతవార్త):





పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షులు జంపాల రాజు అధ్యక్షతన గుండాల మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మరపు వెంకటయ్య ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యల సాధనలో పిఆర్‌టియు సంఘం ముందంజలో ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఉద్యోగ ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానం రద్దు చేసేలా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో 2024-27 సంవత్సరానికి గాను నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పాత బస్టాండ్‌లో గుర్తు తెలియని శవం

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):



యాదగిరిగుట్ట సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో వయస్సు సుమారు 40 సంవత్సరాలు ఉండే ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి యాదగిరిగుట్ట పాత బస్ స్టాండ్‌లో బెంచ్‌పై పడుకొని ఉండి, చనిపోయి ఉన్నట్టుగా, అక్కడే బస్ స్టాండ్‌లో కంట్రోలర్‌గా పని చేస్తున్న గొల్లూరి ఇస్తారి గుర్తించాడు. గుర్తు తెలియని మగ వ్యక్తి యొక్క చామన్చాయ, ఎత్తు 5'55", శరీరంపై ఆకు పచ్చ రంగు షర్ట్, బ్లూ కలర్ జీన్స్ ధరించి ఉన్నాడని, అతని ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.





# జూనియర్ కళాశాలలో మానవహారం

నేరేడుచర్ల సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)

స్వచ్ఛత హిసేవ -2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానవహారాన్ని నిర్వహించి విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. తడి చెత్త, పొడి చెత్త అవశ్యకతను, పరిసరాల శుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, అధ్యాపకులు, కార్యాలయ అధికారులు, వార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు అంకుర్పారణ

మిర్యాలగూడ, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)



హిందు ఉత్సవ సమితి అధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలకు బుధవారం ధ్వజప్రతిష్ట చేసి అంకుర్పారణ పూజలు చేశారు.పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు స్టేడియంలో హిందూ ఉత్సవ సమితి అధ్వర్యంలో 27వ వార్షిక దసరా మహోత్సవాన్ని విజయవంతంచేయాలని నిర్వహణ కమిటీ అధ్యక్షులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. వేడుకలో భాగంగా జమ్మిపూజ, సాంస్కృతిక కార్యక్రమాలు,రావణ దహనం, భాణాసంచా క్రాకర్‌షో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేతిప్పన విజయ సింహారెడ్డి, గౌరు శ్రీనివాస్, గాయం ఉపేందర్‌రెడ్డి, పురు షోత్తం రెడ్డి,వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, కర్నాటి రమేష్,బోగవెల్లి వెంకటరమణచౌదరి, గుడిపాటి నవీన్, ఉపేందర్, గంగుల బిక్షంయాదవ్, చిలుకూరి శ్యామ్,మల్లేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# స్టాక్ రిజిస్టర్లు నిర్వహించకపోతే కఠిన చర్యలు

**ఏడిఏ దేవ్‌సింగ్**

మిర్యాలగూడ, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ పరిధిలోని ఎరువులు, విత్తనాల విక్రయదారులు ఖచ్చితంగా స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవనిమిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు దేవ్‌సింగ్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం శ్రీ నివాస్‌నగర్‌లో శ్రీశ్రీ నివాస్,రోహిణి అగ్రో ఏజెన్సీస్ తదితర పురుగు మందులు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్, సేల్ రిజిస్టర్లను మిర్యాలగూడ వ్యవసాయాధికారిదీరావత్ సైదానాయక్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీలర్లు స్టాక్ రిజిస్టర్ మెయింటెన్స్, ప్రతి ఒక్కరూఅమ్ముకాల వివరాల బిల్లు పుస్తకాల్లో నమోదు చేయాలని ఆదేశించారు. లేదంటే చర్యలు తప్పవన్నారు.

# మిర్యాలగూడ రూరల్ ఎస్ఐగా లోకేష్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ రూరల్ ఎస్ఐగా పిల్లి లోకేష్‌కు పోస్టింగ్ ఇస్తూ జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. సూర్యాపేట వన్‌టౌన్ ఎస్ఐగాపనిచేస్తున్న లోకేష్ మిర్యాలగూడ రూరల్ ఎస్ఐగా బదిలీ అయ్యారు. నల్లగొండ ఒన్‌టౌన్ ఎస్ఐగా పనిచేస్తున్న సందీప్‌రెడ్డి కూడా మిర్యాలగూడ రూరల్ పిఎస్‌కు మరో ఎస్ఐగా రానున్నారు.

# జమిలి ఎన్నికలతో నియంతపాలనకు బిజెపి కుట్ర

## నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్,25సెప్టెంబర్,(ప్రభాతవార్త):

దేశంలో ఒకే మతం, ఒకే భాష,ఒకే పన్నులాగానే ఒకే పార్టీ ఉండేలా జమిలీ ఎన్నికలనుతెచ్చేందుకు మోది ప్రభుత్వం కుట్ర చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం లింగాల గ్రామంలో సిపిఎం శాఖ మహాసభ షేక్ ఉస్మాన్ అలీఖాన్ అధ్యక్షతన నిర్వహించగా,ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశానికి కావాల్సింది జమిలి ఎన్నికలు కావని,ప్రజలకు కూడు గూడు,విద్య,వైద్యం ఉపాధి మత సామరస్యం ప్రజలు కోరుతున్నారన్నారు.బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గుర్తించకుండా సెంటిమెంట్ భావాలను రెచ్చగొడుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు.బిజెపి జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం



సరైందికాదన్నారు.కార్యదర్శిగా రెండవసారి రణపంగ బుచ్చిరాములు ఏగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ,పార్టీ గ్రామ కమిటి సభ్యులు బట్టిపెల్లి ముత్తయ్య, లోడంగి మధు,రణపంగ అనిల్, ఎడవెల్లి సైదులు,నగేష్, నరసయ్య, నాగయనయ, సైదులు,భిక్షం,తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌కు ఘనంగా వీడ్కోలు సన్మానం

పెన్‌పహాడ్,25సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని అనాజిపురం మోడల్ స్కూల్‌లో గత 12 సంవత్సరాలుగా ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించి వికారాబాద్ జిల్లా మరిపల్లి మండలానికి బదిలీపై వెళుతున్న ప్రిన్సిపాల్ గుంజా ప్రమీలను స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈవో నకిరేకంటి రవి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా మోడల్ స్కూల్లో విధులు నిర్వహిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది నేడు బదిలీపై వెళుతున్న ప్రిన్సిపాల్ ప్రమీలను,వారి సేవలను అభినందిస్తున్నామన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధరణమని



ఎక్కడ విధులు నిర్వహించినా ఉన్నత విలువలతో కూడిన ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం మన విద్యుక్త ధర్మమని,పని చేసే చోట మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. తదుపరి ఉపాధ్యాయులు మాట్లాడుతూ వారి యొక్క సేవలను,వారితో తమకున్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వస్త్రా నాయక్,కెజిబివి ఎస్ఓ ఆసియా జబీన్,ఇన్చార్జ్ ప్రిన్సిపల్ లింగయ్య,ఉపాధ్యాయ బృందం,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడి మృతిపట్ల సంతాపం

పెన్‌పహాడ్,25సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు బచ్చలకూరి నరేష్ తండ్రి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బచ్చలకూరి ముత్తయ్య(74)మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం ఆయన పార్థీవ దేహాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్నగౌడ్‌లు సందర్శించి పూలమాలవేసి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ముత్తయ్య మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు.మృతునికి భార్య,కుమార్తె,ముగ్గురు కుమారులు ఉన్నారు.సంతాపంతెలిపినవారిలో దేవాలయ కమిటీ చైర్మన్ నాతల వెంకట్‌రెడ్డి, నాయకులు ఇటుకల శ్రీనివాస్,బొల్లికొండ వీరస్వామి, జనసమితి పార్టీ జిల్లా కార్యదర్శి బచ్చలకూరి గోపి, బచ్చలకూరి లింగయ్య,సుధీర్,శేఖర్,వెంకన్న,తదితరులు ఉన్నారు.

## సిపిఎం కార్యదర్శిగా బుచ్చిరాములు

పెన్‌పహాడ్,25సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని లింగాల గ్రామంలో బుధవారం షేక్ ఉస్మాన్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం పార్టీ గ్రామశాఖ నవ మాసంలో పార్టీ గ్రామశాఖ కార్య దర్శిగా గ్రామానికి చెందిన సిపిఎం సీని యర్ నాయకులు రణపంగ బు చ్చిరాములు ఏకగ్రీ వంగా ఎన్నిక య్యారు. పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు.కార్యదర్శిగా ఎన్నికైన బుచ్చిరాములు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకారించిన రాష్ట్ర,జి ల్లా,మండల,గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని ,ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేయడానికి తనవంతు బాధ్యతను స్వీకరిస్తానని తెలిపారు.గ్రామశాఖ సహాయ కార్యదర్శిగా లోడంగి మధు ఎన్నికకాగా, పలువురు నాయకులు వీరికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ ఉస్మాన్, రణపంగ నగేష్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి చదువుతో కూడిన విజ్ఞానం ఎంతో ముఖ్యం

### డా.పెండెం కృష్ణకుమార్

నూతనకల్,25సెప్టెంబర్,(ప్రభాతవార్త):



ప్రస్తుత భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపు మేరకు రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేక సమావేశమై ప్రశంసలు పొందిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన,గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో నాలుగుసార్లు స్థానం పొందిన,విభిన్న పాత్రాభినయ కళాకారులు,సమాజ సేవకులు రచయిత డా.కృష్ణకుమార్ మండల పరిధిలోని సోమ్లా తండ ప్రాథమికోన్నత పాఠశాలకు బుధవారం అనేక దేశ నాయకుల చిత్రపటాలు,మెడికల్ కిట్స్,వాటర్ క్యాన్స్,ఆటవస్తువులు,మల్టీపుల్ చెస్ గేమ్, వరల్డ్, ఇండియా,తెలంగాణ మ్యాప్స్‌తోపాటు విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్, ఉపాధ్యాయులకు క్లాత్ బ్యాగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి మాట్లాడుతూ దాత కృష్ణకుమార్ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు దేశభక్తిని పెంపొందించడానికి దేశనాయకుల పటాలను,క్రీడా సామగ్రిని,శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి శాస్త్రవేత్తల పటాలు,పర్యావరణ పరిరక్షణ అలవర్చడానికి క్లాత్ బ్యాగులను అందించి పాఠశాలను సందర్శించడం,మంచి విషయాలను విద్యార్థులకు తెలిపివారిలో స్ఫూర్తిని నింపిందని, అది వారి భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం వారి కృషి ఎంతో ప్రశంసనదాయకం అని ,వందలాది పాఠశాలల్లో చేసిన సేవలు ఎంతగానోఉపయోగ పడతాయని అన్నారు. 333 పాత్రలతో హిస్టారికల్, మైథాలజికల్,సోషల్,ఫ్రీడమ్ ఫైటర్స్, స్త్రీ పురుష అన్ని రకాల పాత్రలలో నటించిన డా.పెండెం కృష్ణకుమార్ అభినందనీయులని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయల బృందం మామిడి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

### ..జెడ్పీ సీఈవో అప్పారావు

మోతె,25సెప్టెంబర్,(ప్రభాతవార్త):



పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని జెడ్పీ సిఈవో అప్పారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు జెడ్పీ సీఈవో తెలిపారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించారు.మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు.పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాను పకడ్బంధీగా రూపొందించాలన్నారు. అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపివో నారాయణరెడ్డి,మండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్, ఎంపిడివో ఆంజనేయులు, సూపరిండెంట్ విజయలక్ష్మి,పంచాయతీ కార్యదర్శులు ,సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భోజన ప్లేట్లు వితరణ

మోతె,25సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని కూడలి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన మారపంగు కనకయ్య జ్ఞాపకార్థం తన కూతురు.అల్లుడు చిప్పలపల్లి ప్రణీత రవి భోజనం ప్లేట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వీరన్న, మాజీ సర్పంచ్ సంగెం లింగయ్య,శ్రీరాములు,ఉపేందర్,గుగులోతు వీర,బానోతు వెంకన్న,ఉపాధ్యాయులు దేవానంద్,నాగయ్య, వీరారెడ్డి,అంగన్వాడీ టీచర్ అంజమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## కిచెన్ గార్డెనింగ్‌పై అవగాహన

మోతె,25సెప్టెంబర్,(ప్రభాతవార్త):

లయోలా అకాడమీ డిగ్రీ కళాశాల సికింద్రాబాద్ విద్యార్థులు కిచెన్ గార్డెనింగ్‌పై మండల కేంద్రంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని,విక్రయించే కూరగాలు మనకు హాని కలిగించే రసాయనాలతో పండిస్తారని ,ఇంటి ఆవరణలో కిచెన్ గార్డెనింగ్ ఏర్పాటు చేసుకొని రసాయనాలు లేని కూరగాయలను పండించుకోవాలని వారు సూచించారు. కిచెన్ గార్డెనింగ్ మన ఇంటి వాతావరణాన్ని పచ్చగా మార్చడమే కాకుండా మనశాంతి పొందవచ్చన్నారు.ఈకార్యక్రమంలో హన రేచల్, ఈషా,స్నేహ,అంజలి,సుస్మిత, శ్వేత,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.






# మండల తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించాలి

**-కల్లూరి మల్లేశం**

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న పలు అక్రమాలపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వ అధికారులను కోరారు. బుధవారం మండల కేంద్రంలోని మండల కమిటీ సమావేశం కొమ్ము గాని దశరథ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. మండల రెవెన్యూ కార్యాలయంలో వివిధ గ్రామాల ప్రజలకు రైతులకు సంబంధించిన భూములను కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులతో మండలాధికారుల కుమ్మక్కై మండల రెవెన్యూ కార్యాలయంలో భూములను తారు మారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు ఉదహరణగా ఈ మధ్యకాలంలో సికిందర్ నగర్ గ్రామంలో రెండు సంఘటనలు జరిగాయని అందులో గ్రామ ప్రజలకు సంబంధించిన భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి గతంలో గ్రామస్తులకు ఇవ్వగా దానిని కొంతమంది నకిలీ వ్యక్తుల పేరా రాజకీయ నాయకుల అండతో ఉన్న వ్యక్తుల ప్రమేయంతో అదేవిధంగా ఒక వ్యక్తికి సంబంధించిన పట్టాభూమి వేరే నకిలీ వ్యక్తుల పేరు పట్టా చేయించుకోవడంలో మండల అధికారుల పాత్ర ఇటీవల బయటపడిందని ఈ విధంగా చాలా గ్రామాలలో అనేక భూములను అక్రమంగా వేరే వారికి పట్టాలు చేయడం జరిగిందని, వాటిపై ప్రభుత్వ జిల్లా కలెక్టర్‌తో సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకొని పేద ప్రజలకు న్యాయం



చేయాలని కోరారు. ఇప్పటికీ గతంలో వీఆర్‌వోలుగా పనిచేసిన వ్యక్తులు రికార్డులను తమ ఆధీనంలో ఉంచుకొని వాటితో పాత డేట్ల తోటి ప్రొసీడింగ్లు ఇవ్వడం పాస్‌బుక్కులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మండల కార్యదర్శి బొలగాని జయరాములు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు కట్టడానికి స్థలం లేదని రెవెన్యూ అధికారులు చెబుతున్నారని అన్నారు. అతి త్వరలో ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం కేటాయించి నిధులు మంజూరు చేసి కార్యాలయాల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు కొమ్ముగాని దశరథ, బైరపాక సర్వయ్య, చిన్న బత్తిని రోమన్, కొల్లూరు సుధాకర్, బందెల పోశయ్య, తుమ్మల మల్లేశం, వంగపల్లి సాయిలు, చీరాల ఉపేందర్, కాలే విజయ్, వడ్డేపోయిన మహేందర్, మాటూరు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ రూ.500 ఇవ్వాలి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీలో భాగంగా ప్రతి క్వింట వరి ధాన్యానికి బోనస్‌గా రూ.500 ఇస్తానన్న హామీని మాట మార్చి సన్న రకాల వరి ధాన్యానికే రూ.500 బోనస్ ఇస్తానన్న ప్రకటనను వెంటనే విరమించుకొని అన్ని రకాల వరి ధాన్యానికి బోనసు రూ.500 ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. బుధవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని శివారెడ్డిగూడెంలో సీపీఎం గ్రామ శాఖ 13వ మహాసభ వారాల వీరారెడ్డి అధ్యక్షతన జరగా ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా నర్సింహ్ పాల్గొని మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అందరికీ బ్యాంకు రుణమాఫీ వర్తింపజేయాలని, పంట సహాయం అందించాలని, వరి కోత దశకు



వచ్చినది కాబట్టి ధాన్యాన్ని కొనుగోలు కోసం ఇప్పటినుండే మార్కెట్లను సిద్ధం చేయాలని నర్సింహ సూచించారు. ఈ మహాసభలో ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోటా రామచంద్రారెడ్డి, మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, శాఖ కార్యదర్శి వారాల మల్లారెడ్డి, ఎరబోల వెంకటేశం, కళ్లెం లక్ష్మీనరసింహారెడ్డి, వారాల సురేందర్ రెడ్డి, వారాల జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరంలో గ్రామపంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు

గుండాల ప్రభాతవార్త:

మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందికి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరంలో వైద్య చికిత్సలు చేశారు. ఈ శిబిరాన్ని ఎంపీడీవో ఏ.దేవిక, ఎంపీఓ ధనుంజయలు ప్రారంభించి మాట్లాడుతూ.. ఈ వైద్య శిబిరం ద్వారా సిబ్బందికి అన్ని రకాల వైద్య పరీక్ష నిర్వహించి అవసరమైన మందులను అందించడం జరుగుతుందన్నారు. సిబ్బంది అందరూ కూడా ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఇందులో భాగంగా అందరికీ రక్తపరీక్ష నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ



కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ హైమావతి, పంచాయతీ కార్యదర్శులు విజయ, సైదులు, సరిత, బాల లక్ష్మి, ఎండి.నురోద్దీన్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష పార్టీల నాయకుల సమావేశం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి ఇక్కిరి ఉపేష్ తెలిపిన వివరాల ప్రకారం ఓటరు జాబితా సవరణలో భాగంగా గ్రామ అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించి వార్డుల్లో ఓటర్ లిస్టు సవరణ చర్చ నిర్వహించి సమస్య ఉన్న వార్డుల్లో సవరణ జరుపుకునే విధంగా ఈ సమావేశం నిర్వహించారు.బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గౌడ శ్రీశైలం, కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రె కృష్ణ, బీజేపీ సీనియర్ నాయకులు వేముల మాధవరెడ్డి, గ్రామ పెద్దలు కర్రె మల్లేష్, మంగ సోమరాజు, భూషోల శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్, గౌడ మల్లేష్, గోపి కృష్ణస్వామి, ఎర్ర మల్లయ్య, గోపి శ్రీనివాస్, కళ్లెం తిరుపతి, ఒగ్గు కృష్ణ, కర్రె శ్రీశైలం పాల్గొన్నారు.



# గోషామహల్ ఎమ్మెల్యేను సన్మానించిన బింగి శ్రీనివాస్

రాజాపేట ప్రభాతవార్త:



గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను బుధవారం రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచి బింగి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రైవేట్ కార్యక్రమంలో భాగంగా యాదగిరిగుట్ట రావడంతో శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ బజార్ మాజీ కార్పొరేటర్ రాంచేందర్ రాజు, చల్లూరు మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్, కటుకం బాలరాజులు పాల్గొన్నారు.

# నూతన డైరెక్టర్‌కు ఘనంగా సన్మానం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటటీ నూతన డైరెక్టర్ ఎన్నికైన ఎగ్గిడి యాదగిరి ప్రమాణ స్వీకారం చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఆలేరు కురుమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కురుమ సంఘం ఆవరణంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం మాట్లాడుతూ.. ఆలేరు కురుమ సంఘం తరపున కురుమ సామాజిక వర్గానికి ఒక డైరెక్టర్ కేటాయించనా సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ ఎగ్గిడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, జుకంటి ఉప్పాలయ్య, కొన్నే మల్లేష్, ఎగ్గిడి అబ్బులు, బందెల విష్ణు, మైల వెంకటేష్, గుత్తి పరుశరాములు, కుండే వెంకటేష్, బంద్రు బీరుమల్లు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరము

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మిక సిబ్బందికి స్వచ్ఛత హీ సేవ 2024 పక్షోత్సవాల సందర్భంగా సఫాయి మిత్ర సురక్షా శిబిరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించామని ఎంపీడీవో ఇందిరా తెలిపారు. మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్ తమ వైద్య సిబ్బందితో పరీక్షలు నిర్వహించి మధు మేహ వ్యాధిగ్రస్తులు, రక్తపోటు వ్యాధిగ్రస్తులు, జ్వరము, ఒళ్ళు నొప్పులు ఉన్నవారికి సుమారు 80 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రామిండ్ల నరేందర్ ఎన్నిక

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన శివాలయం ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్ ఎన్నికయ్యారు. బుధవారం ఆలయ ఆవరణలో రామిండ్ల నరేందర్‌కు పలువురు అభినందనలు తెలుపుతూ పలువురు సత్కరించారు.



# జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను హరించే ప్రయత్నం

## - సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జమిలి ఎన్నికల పేరుతో సమాఖ్య విధానంలో రాష్ట్రాలకు ఉన్న హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అమరవరం సిపిఎం గ్రామశాఖ మహాసభలో పాల్గొని మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వంప్రజాస్వామ్య విధానాలను కాలరాస్తూ నియంతృత్వంగా వ్యవహరిస్తూ ఫాసిస్ట్ విధానాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మత రాజకీయాలు పెరిగిపోయాయన్నారు. దేశంలో సమస్యలను పరిష్కరించలేని బిజెపి ప్రభుత్వం మతాన్ని అడ్డుపెట్టుకొని ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిస్తూ లబ్ధి పొందాలని ప్రయత్నం చేయడాన్ని ప్రతి ఒక్కరు తిప్పికొట్టాలన్నారు. దేశంలో సెక్యులర్ విధానం ఉన్న కమ్యూనిస్ట్ పార్టీల అవసరాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలనీ న్ని ఏకమై జమిలి ఎన్నికల విధానాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కమిటిసభ్యుడు దుగ్గి బ్రహ్మం , మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు రేపాకుల మురళి పాల్గొనగా కొత్తగా గ్రామశాఖ కార్యదర్శిగా షేక్ ఖాసిం, శాఖ సభ్యులుగా షేక్ సైదా, బుద్దె బాలసైదులు, కందుల వీరస్వామి, జిట్టెబోయిన అరవింద్, తేనె మహేష్, బుచ్చయ్య, లింగయ్య, ఉపరాజు తది తరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

# క్రీడలతో విద్యార్థుల్లో మానసిక వికాసం

హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



క్రీడలతో విద్యార్థుల్లో మానసిక వికాసం కలుగుతుందని నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ సోమిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ మండల పరిధిలోని కరక్కా యలగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న అండర్ -14, అండర్ -17 ఖోఖో, వాలీబాల్ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలన్నారు. విద్యార్థులు బహుమతులే లక్ష్యం కాకుండా మానసిక ఉల్లాసం కోసం క్రీడలను ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో బూరుగడ్డ పిఏసిఎస్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, పాఠశాల ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయులు బొల్లం వెంకటేశ్వర్లు, నాగేందర్‌రావు, అంకతి అప్పయ్య, నిర్మల, పద్మ, పిల్లుట్ల వీరయ్య, మచ్చ వెంకటేశ్వర్లు, జయమ్మ, ధనమూర్తి, శ్యాంసుందర్, దేవిశెట్టి రవి, మైసయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి రాణించాలి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి సమాజంలో రాణించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమం ఫ్రెషర్స్‌డే వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, పోటీ పరీక్షల్లో విజేతలుగా మారే విద్యార్థులందరు ప్రభుత్వ విద్యా సంస్థలలో చదివిన వారే అన్నారు. విద్యార్థులు చక్కగా చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ ఎస్.రామారావు మాట్లాడుతూ విద్యార్థులుచదువుతోపాటు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు ప్రియాంక, సునంద, డాక్టర్ నగేష్, ఎస్.బాలరాజు, బి.నాగార్జున, వి.లక్ష్మినారాయణ, వెంకటేశ్వర్లు, నిఖిల్‌వర్మ, శ్రీనివాస్, స్వాతి, శ్రీకాంత్,.సైదానాయక్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యాధికారిగా సత్యనారాయణరెడ్డి

నేరేడుచర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండల విద్యాధికారిగా పుట్లూరు సత్యనారాయణరెడ్డి నియమితులై బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎఫ్ఏసిగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణరెడ్డిని స్థానిక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఎల్.శ్రీనివాస్, మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పరుశురాములు, బాలు,. శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పిఆర్‌టియు మండలశాఖ అధ్యక్షులు వై.సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు, అసోసియేట్ అధ్యక్షులు కట్ట శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, గరిడేపల్లి మాజీ అధ్యక్షులు ప్రభాకర్, ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్‌పిలు ప్రతాప్, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, తిరుపతి తదితరులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# శ్రీగణపతిస్వామివారికి ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న గణపతిస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరిసమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, ప్రియానగర్ కాలనీలో వేంచే సియున్న శ్రీ విజయగణపతి దేవాలయంలో బుధవారం సందర్భంగాగణపతి స్వామివారికి సహస్రనామ అర్చనలు, ఎ ారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు, దైవనామ స్మరణ భజనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవి ష్ణు వర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, స్వర్ణ యాజివ ంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వేగంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

## - బిజెపి నియోజకవర్గ ఇంఛార్జ్ చల్లా శ్రీలతారెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



జిల్లాలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగంగా జరుగుతుందని బిజెపి నియోజకవర్గ ఇంఛార్జ్ చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు ధేనుమకొండ రామరాజు ఆధ్వర్యంలో బిజెపి మెగా మెంబర్‌షిప్ డ్రైవ్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి దేశంలో సమర్ధవంతమైన నాయకత్వం ఉన్న పార్టీ బిజెపి అని ప్రజలు తీర్పు ఇవ్వడంతో తెలంగాణలో బిజెపి పార్టీ వైపుకు ప్రజలు మొగ్గుచూపుతున్నారన్నారు. దేశాన్ని అభివృద్ధివైపు నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. బిజెపిలో సభ్యత్వం కొరకు 8800002024 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి ఆన్‌లైన్‌లో సభ్యత్వం నమోదు పొందాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాల్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త




హుజూర్‌నగర్ మున్సిపాల్టీ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛతా హి సేవ- 2024 కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 25వ వార్డులో పలు వీధుల్లో రోడ్ల వెంటఉన్న పిచ్చి మొక్కలు, కంపచెట్లను సిబ్బంది, స్థానికులు పాల్గొని శుభ్రం చేశారు. అలాగే పురపాలక సంఘం పరిధిలో ఇంటిపైన మిద్దెతోట నిర్వహిస్తున్న ప్రభుత్వఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోటు జయవాణి ఇంటిని మున్సిపల్ అధికారులు పరిశీలించి పచ్చదనం, పరిశుభ్రత కోసం కృషి చేస్తున న్నందుకు ప్రత్యేకంగా సన్మానించారు. అలాగే వేస్ట్ టు ఆర్ట్ కింద గృహిణి వై. విద్య తయారు చేస్తున్న పలు రకాల ఆర్టికల్స్‌ను పరిశీలించి ఆమెను సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కమీషనర్ షేక్ యాకూబ్ పాషా, శానీటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, రాజశేఖర్, మెప్మాసిబ్బంది, ఆర్పీలుపాల్గొన్నారు.



# అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఆపాలని వినతి

తిరుమలగిరి 25 (ప్రభాతవార్త)

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం వలిగొం-తొర్రూర్ రోడ్డులోని తెలంగాణ చౌరస్తాలో హైవే రోడ్డుపై నిర్మించనున్న అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఆపాలని నేషనల్ హైవే ఈఈ రమేష్‌మీనాకు అఖిలపక్షం ఆధ్వర్యంలో తిరుమలగిరికి వచ్చిన సందర్భంగా బుధవారం వినతిపత్రం అందజేశారు. అండర్ పాస్ నిర్మించడం వల్ల తిరుమలగిరి పాత గ్రామానికి ఎక్స్ రోడ్‌కు మధ్యన గోడ పెట్టినట్లుగా ఉంటుందని వివరించారు. ఎక్స్ రోడ్ ప్రాంతంలో రోడ్డు పక్కన బండ్లు చిరు వ్యాపారం చేసుకునేవారు, షాపులలో వ్యాపారం నిర్వహించే వ్యాపారులు సుమారు 1000 కుటుంబాల వరకు వ్యాపారం దెబ్బతిని వీధిన పడతారని తెలిపారు. అండర్ పాస్ లేకుండా సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేసి లేదా బైపాస్ మార్గం ద్వారా వెళ్లే విధంగా చేయాలని కోరారు. ఈఈ రమేష్ మీనా హైదరాబాద్‌కు వచ్చి కార్యాలయంలో తెలపాలని చెప్పారు. వినతిపత్రం అందజేసిన వారిలో కొమ్మినేని సతీష్‌కుమార్, కడెం లింగయ్య, కందుకూరి ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## అంగన్‌వాడీ పిల్లలకు ఆరోగ్య పరీక్షలు

తిరుమలగిరి 25 (ప్రభాతవార్త)



తిరుమలగిరి అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో అంగన్‌వాడీ పిల్లలకు బుధవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పిల్లల ఎత్తు బరువును, ఐసిడిఎస్ అధికారులు మెడికల్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలామృతం ఉపయోగాలను ఎలా ఉపయోగించాలో ఎన్నిసార్లు పిల్లలకి ఇవ్వాలో అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వందన, ఐసిడిఎస్ సెక్టార్ సూపర్ వైజర్ కందుకూరి మంగమ్మ, ఎంఎల్‌హెచ్‌పి అధికారి స్వరూపరాణి, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, ప్రఫుల్లారాణి, ఫరీద, అరుణ, ఆయా యాదమ్మ, ఆశా వర్కర్ ధనమ్మ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరణ

అడ్డగూడూరు (ప్రభాతవార్త):



మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్(ఎమ్ఈఓ)గా డి.రేపాక జీహెచ్ఎం ఎన్.నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఇప్పటివరకు ఇంచార్జి మండల విద్యాశాఖ అధికారిగా ఉన్న శ్రీధర్ మేడ్చల్ మల్కాజిగిరి ఎంఈఓగా విధులు నిర్వహించనున్నారు. బుధవారం సబిత మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి పాత్ర పోషిస్తానని తెలిపారు. విద్యాధికారిగా నియమితులైన సబితను మండలంలోని జీహెచ్ఎంలు రాజవర్ధన్ రెడ్డి, సత్యమ్మ, పద్మ, ఎల్‌డిప క్రాంతికుమార్, ఐఈఆర్‌పి షాజహాన్, మండల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా దీన దయాల్ జయంతి ఉత్సవాలు

మోత్కూర్ (ప్రభాతవార్త):



భారతీయ జన సంఘ వ్యవస్థాపకు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి ఉత్సవాలను బుధవారం మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య మాట్లాడుతూ.. ఏకాత్మ మానవవాదం ప్రవచించి సమాజంలో అట్టడుగుననున్న వ్యక్తికి ప్రభుత్వ పథకాలలో తొలి ప్రయోజనం చేకూరాలని, అంత్యోదయ విధానాన్ని రూపొందించిన దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ పట్టణ నాయకులు చేకూరు మల్లేశం, ముత్తినేని తిరుమలేష్, కందుకూరి ప్రకాష్, ఎడ్ల రామ్, నల్ల మసిరెడ్డి, పోల్కం శివ, నరసయ్య, వారాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల వాటర్ ప్లాంట్ పున:ప్రారంభం

తిరుమలగిరి 25 (ప్రభాతవార్త)



తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్‌ను బుధవారం పున:ప్రారంభించారు. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు పులుసు అశోక్‌కుమార్ సుమారు 30 వేల రూపాయలు సొంత ఖర్చు చేసి వాటర్ ప్లాంట్‌ను వినియోగంలోకి తెచ్చారు. వాటర్ ప్లాంట్ పనిచేయడంతో విద్యార్థులందరికి మంచినీటి సౌకర్యం లభించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్ ఉపాధ్యాయుడు అశోక్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు.

# పేదల ఇండ్లను కూల్చొద్దు

అడ్డగూడూరు (ప్రభాతవార్త):



హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చవద్దని బుధవారం సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కదారి పట్టించేందుకు హైడ్రా పేరుతో సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు.

## రాజాపేట మండలంలో జెడ్పి సీఈఓ ఆకస్మిక సందర్శన

రాజాపేట (ప్రభాతవార్త):



యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్పి సీఈఓ శోభారాణి బుధవారం రాజాపేట మండలంలో ఆకస్మిక పర్యటన చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగవేణి, మండల రెవెన్యూ అధికారి దామోదర్‌లతో కలిసి కల్వపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పొట్టిమర్రి వాగు సందర్శించారు. తదుపరి రేణిగుంట గ్రామపంచాయతీలోని బేగంపేట వాగుని సందర్శించి తిరిగి మండల ప్రజా పరిషత్ కార్యాలయమునకు వచ్చి ప్రజా పాలన దరఖాస్తులపై వివరణ తెలుసుకుని అభ్యర్థుల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈతో పంచాయతీరాజ్ ఏఈతో పనుల గురించి చర్చించి ప్రోగ్రెస్ సమర్పించవలసిందిగా ఆదేశించి తదుపరి కార్యాల రికార్డ్స్ పరిశీలించి కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. తదుపరి రెండు గంటలు కార్యాలయంలో పరిశీలన చేశారు.

## గంధమల్ల చెరువుతో ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం

తుర్కపల్లి (ప్రభాతవార్త):



గంధమల్ల చెరువుతో ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో చెరువు అలుగు వెళ్లడంతో ఆయన చెరువుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పొట్టిమర్రి చెరువు, చల్లూరు చెక్ డాం, కొండాపూర్, మల్కాపూర్ గ్రామాల్లోని కొండ పోచమ్మ ప్రాజెక్ట్ కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంధమల్ల నుండి రాజాపేట, ఆలేరు మండలాలకు కాలువల ద్వారా రెండు మండలాల్లో ఉన్న చెరువులను నింపుతామని అన్నారు. రాబోవు కాలంలో ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా సస్యశ్యామలంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఏలుగల రాజయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడా భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు, యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, గుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన ఆలయ గోడను పరిశీలించిన పలువురు ప్రముఖులు

రాజాపేట (ప్రభాతవార్త):



మహిమాన్విత, పురాతన ఆలయం, 8 తరాల వారు పూజలు చేసిన 300 సంవత్సరాలకు పైగా చరిత్ర గల రాజాపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం(మఠం) గోడ కూలిపోయి పూర్తిగా శిధిలావస్థకు చేరుకోవడం బాధాకరమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం ఆలయాన్ని దర్శించుకుని పలువురు ప్రముఖులు ఆలయ పరిస్థితిని కూలిన గోడను పరిశీలించారు. ఆందోళన వ్యక్తం చేశారు. పూర్తి వివరాలను ఆలయ వంశవ పారంపర్య అర్చక స్వాములు మఠంల సత్యనారాయణ దాస్ మహంత్, మఠంల రామేశ్వర్ దాస్ మహంత్‌ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆలయ పునర్నిర్మాణము చేపట్టాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. వచ్చే నెల నాలుగో తేదీన ముహూర్తం చేయాలని భావించారు. సుమారు 30 లక్షల నుండి 50 లక్షల వరకు ఆలయ పునర్నిర్మాణ వ్యయం కానుందని ప్రాథమికంగా అభిప్రాయపడ్డారు. రాజాపేట పట్టణ మండల ప్రజలకు పూర్తి ఆశీస్సులు అందిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం జీర్ణోద్ధరణకు చేరడం అశుభమని, వెంటనే పునర్నిర్మాణ కార్యక్రమాలు చేపట్టేందుకు అందరూ తమ వంతు బాధ్యతగా సహరించాలని పలువరు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

నేరేడుచర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాసవి వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త గజవెల్లి వెంకటేశ్వర్లు రూ.4 వేలు నోటుపుస్తకాలను విరాళంగా ఇవ్వగా 6వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి లక్ష్మినరసింహారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుదలకు భాషా పరిజ్ఞానం తప్పనిసరి అనివిద్యార్థులు మూడు భాషల్లో ధారాళంగా చదవడం, చక్కగా రాయగలిగేందుకు చేతి వ్రాత పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కార్యదర్శి జూలూరి అశోక్, కోశాధికారి తాళ్లూరి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ఊట్కూరి నటరాజ్, నీలా రామ్మూర్తి, ఉప్పల పుల్లయ్య, పోతుగంటి సత్యనారాయణ, ఉపాధ్యాయులు పి.వీరబాబు, ఎం.సైదులు, రషీద్‌ఖాన్, జానకిరాములు, అన్నపూర్ణ, నర్సింహారావు, మాధవి, నాగమణి, హుమాన్, ఎన్.వి.భానుమతి, జానయ్య, వెంకటరెడ్డి, బోకోజి రామ్మూర్తి, కె.శ్రీనివాస్, పి.శ్రీధర్, బాలు, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, లాల్‌సాహెబ్, ప్రభాకర్‌రెడ్డి, మాదవి, కళ్యాణి, భవాని, రవి, కృష్ణ ప్రసాద్, శ్రీనివాసరావు, స్రవంతి, లాల్, విజయలక్ష్మి, సరస్వతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## సస్యరక్షణతో అధిక దిగుబడులు

నేరేడుచర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



వరి సాగులో సస్యరక్షణతో అధిక దిగుబడులు సాధించవచ్చని సూర్యాపేట జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి సూచించారు. ఆయన బుధవారం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలో వరిపైరు సాగు చేసే పొలాలను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ రైతులకు వరిపైరులో సస్యరక్షణ చర్యలు గురించి సలహాలు, సూచనలు ఇచ్చారు. వరిపైరులో ఆశించే చీడపీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. సకాలంలో కలుపు నివారణకు చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. పంటకు సరిపోను ఎరువులను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. చీడపీడల నివారణకు అధిక ఎరువుల వినియోగం లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డాక్టర్ షేక్ జావేద్, వ్యవసాయ విస్తరణ అధికారి నిర్మల, రైతులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

### - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

మేళ్లచెరువు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో బుధవారం జరిగిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా అవగాహన సదస్సులో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ ప్రతినిత్యం గ్రామాల్లో పుర వీధులను, మురికి కాలువలను పరిశుభ్రపరుస్తూ పుర వీధుల్లో ఉన్న చెత్తను డంపింగ్ యార్డులకు తరలిస్తూ గ్రామ పరిశుభ్రతకు పాటుపడుతున్న గ్రామ పంచాయతీల పారిశుద్ధ్య సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు పాటించాలని, దోమలు కుట్టకుండా చూసుకోవాలని, సీజనల్ వ్యాధులు, జ్వరాలు రాకుండా శ్రద్ధగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సిబ్బందికి సేఫ్టీ కిట్లు, డ్రస్‌లు, డెటాల్‌పాటు రక్షణ వస్తువులు, వివిధ రకాల మందులను అందజేశారు. సిబ్బందిని సత్కరించారు. గ్రామ పరిశుభ్రత గురించి, సీజనల్ వ్యాధుల గురించి, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల గురించి, స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల గురించి వివరించారు. మండలంలోని మేళ్లచెరువులో వెంకటరామాపురం, ఎర్రగట్టుతండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండా, కప్పలకుంటతండా, మంగలికుంటతండా, కందిబండ, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, రామాంజనేయతండాల్లో పారిశుద్ధ్య సిబ్బందికి సేఫ్టీ కిట్లు, రక్షణ వస్తువులు అందజేశారు. పారిశుద్ధ్య సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపివో తిరునగరు గోపి, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్ కుమార్, షేక్ మోసిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్రబాబు, గుగులోతు నాగలక్ష్మి, షేక్ రషీద్, బండి రామకృష్ణ, కాంపాటి వెంకటేశ్వర్లు, మూనావత్ శ్రీనివాసరావు, గోరుగంటి దీప్తి, చెక్కెర రాజశేఖర్‌రెడ్డితోపాటు గ్రామపంచాయితీల సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ సిబ్బందికి వైద్య పరీక్షలు

నేరేడుచర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల, పెంచికల్‌దిన్న గ్రామ పంచాయితీల సిబ్బందికి బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. పెంచికల్‌దిన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి సౌమ్యశ్రీ పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. గ్రామ పంచాయితీ సిబ్బంది రోగాలు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి, ఎంపివో హరిసింగ్, పంచాయితీ కార్యదర్శులు రమాదేవి, పాలిశెట్టి శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ అర్.విజయ, వైద్య సిబ్బంది వి.హరికృష్ణ, సాగర్, ఆర్.జానమ్మ, కె.స్వరూప, ఎల్.రవి, ఎస్.రమేష్, ఎం.నాగేశ్వరరావు, ఆశ కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

### -సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను

నేరేడుచర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే చిత్తశుద్ధితో అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను డిమాండ్ చేశారు. బుధవారం నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో నిర్వహించిన సిపిఎం గ్రామశాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు అవుతున్నా నేటికీ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని చెప్పి నేటికి ఇవ్వలేదని ఆరోపించారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ పథకం, ఇంటి నిర్మాణం, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు కొత్త పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారని వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా బుడిగ ధనుంజయగౌడ్‌ను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిపిఎం నాయకులు బుడిగ లింగయ్య, కటికోట అంజయ్య, ఉబ్బెల్లి వెంకటయ్య, సిరికొండ శ్రీను, రెడ్డిపల్లి సైదులు, సిరికొండ సత్యం, పగిడిపల్లి రమణ, పల్లెపంగ బాబు, పగిడిపల్లి సైదులు, జూలకంటి సీతన్న, బుడిగె రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

నేరేడుచర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలో పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. బుధవారం ఆయన నేరేడుచర్ల సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాలను కలిపి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని నేరేడుచర్లలో ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతంలో ఒక షీ టీం ఏర్పాటు చేస్తే ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నేరేడుచర్ల పట్టణంలో, పరిసర గ్రామాలలో సిసి కెమెరాలు పూర్తిగా పాడైపోయాయని, త్వరితగతిన సిసి కెమెరాలు పని చేసే విధంగా మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమరాజు వెంకట్, రోయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## టైలర్స్ ఓనర్స్ అధ్యక్షునిగా చాంద్‌పాషా

నేరేడుచర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండల టైలర్స్ ఓనర్స్ యూనియన్ సమావేశమై అధ్యక్షునిగా ఎస్‌కె. చాంద్‌పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా శ్రీనివాసాచారి ఎన్నుకున్నారు. టైలర్స్ ఓనర్లు రాము, పిల్లలమర్రి పుల్లారావు, ఎస్‌కె.లతీఫ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంఛార్జ్ ఎంఈవోగా వెంకటాచారి

మఠంపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని చౌటపల్లి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తున్న కె.వెంకటాచారిని మఠంపల్లి ఇంఛార్జ్ ఎంఈవోగా నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం మఠంపల్లి మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ప్రతి ఒక్కరు తనకు సహకరించాలని ఆయన కోరారు. మనీల్‌రెడ్డి,బ్రహ్మం, బాలునాయక్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి మండలానికి ఎంఈవోను నియమించడంపట్ల హర్షం వ్యక్తం చేసిన

నూతనకల్,25సెప్టెంబర్,ప్రభాతవార్త:



ఎన్నో ఏండ్లుగా మండల విద్యాధికారిలేక పర్యవేక్షణ కుంటుపడిందని ,కొత్తగా వచ్చిన ప్రభుత్వం మండలానికి ఒక ఎంఈవోను నియమించడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని డిటిఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య తెలిపారు.మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన జిల్లాలకు డీఈవోలను ,మండలాలకు ఎంఈవో పోస్టులను మంజూరు చేయడం శుభపరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అబ్రహం ,దేవేందర్,రవికుమార్, యాదగిరి, రాములు, వెంకటేశ్వర్లు,కొరివి మధు, ఎస్‌కె సైదులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీన్ దయాళ్ జయంతి

## -టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జిగా ఎల్‌వి రమణ ముదిరాజ్ నియామకం

*నల్లగొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

కార్యాలయంలో దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తు చేశ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ నల్లగొండ జిల్లా ఎన్నికల ఇన్‌చార్జిగా ఎల్వీ రమణ ముదిరాజ్ నియామకమైనట్లుగా తెలియజేశారు. నల్లగొండ జిల్లా బీజేపీ తరపున టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలని కోరారు. నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జిగా ఎంపికైన ఎల్వీ రమణ ముదిరాజ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్ రెడ్డికి ధన్యవాదములని ఈనెల 30వ తేదీన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడనుందని జిల్లా వ్యాప్తంగా బీజేపీ పార్టీ నాయకులను శ్రేణులను సమన్వయం చేసి ఓటర్స్ అందరిని కలిసి వారి మద్దతుతో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థ్ గెలుపు కోసం కష్టపడి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు చింతా ముత్యాలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, జిల్లా ఉపాధ్యాక్షులు మండల వెంకన్న, నల్లగొండ అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, జిల్లా కోశాధికారి మోహన్ రెడ్డి, నల్లగొండ మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్, టంగుటూరి శ్యామ్, గడ్డం మహేష్, గుడిసె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

## -సీఐటియు రాష్ట్ర ఉపాధ్యాక్షులు తుమ్మల వీరారెడ్డి

## -కార్మికులతో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

*నల్లగొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఎన్ఎంఆర్ ఫిక్స్‌పే డైలీ వెజ్ తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యాక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మటా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపల్ కార్పొరేషన్‌లలో సుమారు 65వేల మంది శానిటేషన్ వాటర్ సప్లై ట్రాక్టర్ డ్రైవర్, ఎలక్ట్రిసిటి డంపింగ్ యార్డు పార్కుల నిర్వహణ తదితర విభాగాలలో పనిచేస్తున్నారని అన్నారు. పర్మినెంట్ కనీస వేతనం రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి ప్రభుత్వ సంక్షేమాలు, కార్మికులకు రక్షణ సదుపాయాలు కల్పించడం లేదని అన్నారు. అనేక మంది కార్మికులు పనిచేస్తున్న సమయాల్లో ప్రమాదాలు జరిగి మరణిస్తున్నారని, రాత్రిపూట చేసే సమయాల్లో అతివేగంగా వచ్చే వాహనాల కింద పడి ప్రమాదాల్లో మరణిస్తున్నారని అటువంటి వారికి ఎలాంటి నష్టపోయిన చెల్లించడం లేదని అన్నారు. ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులను 25లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసే లోపు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని అన్ని మున్సిపాలిటీలలో ఎనిమిది గంటల పని విధానం వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి చదువు, వృత్తి నైపుణ్యతను గుర్తించి జవాన్లుగా డ్రైవర్లుగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా కంప్యూటర్ ఆపరేటర్లుగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రాత్రి వేళ డ్యూటీ చేసే కార్మికులకు ట్రాన్స్‌ఫోర్టు సౌకర్యం కల్పించాలని, రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి మున్సిపల్ కేంద్రంలో ఈఎస్ఐ హస్పిటల్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కార్మికుల వేతనాల నుండి కటింగ్ చేసిన పీఎఫ్‌ఈఎస్ఐ డబ్బులు వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయని మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివారాలు, జాతీయ సెలవులు, రాష్ట్ర పండుగల సందర్భంగా వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని మున్సిపల్ కార్మికులందరికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి డబుల్‌బెడ్ రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27,28తేదీలలో అన్ని మున్సిపాలిటీల ముందు ధర్నా చేసి కమిషనర్లకు వినతి పత్రం ఇవ్వాలని అక్టోబర్ 8న హైదరాబాద్ సీడీఎంఏ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుత సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, నల్లగొండ, హాలియా, చండూర్, మిర్యాలగూడ, చిట్యాల మున్సిపల్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మున్సిపల్ కార్మికులు పెరికృష్ణ, పేర్ల సంజీవ, కత్తుల సైదులు, నల్లగంటి లింగస్వామి, సయ్యద్ హుసేన్, వెంకటయ్య, జానీ బాబా, మాచర్ల సైదులు, చిక్కుళ్ల రాములు, రజిత, బారీ అండాలు, కత్తుల కృష్ణవేణి, దాసరి లక్ష్మమ్మ, మేడి శోభ, నరేష్, కిషన్ లింగయ్య, నరసింహ, నాగరాజు, ఎల్లమ్మ, శ్రీనివాస్, రమేష్, సుగుణమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



# అసలే పని భారం..అపై అధికారుల వేధింపులు..సామూహిక సెలవులకు అనుమతించండి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల సహకారం లేకున్నా గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు అర్థిక ఇబ్బందులను అధిగమిస్తూగ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల సహకారం లేకున్నా అనునిత్యం పనిచేస్తున్న తమకు ఉన్నతాధికారుల వేధింపులు అధికమయ్యాయని, విధి నిర్వహణలో మానసిక వత్తిడిని ఎదుర్కొంటున్న తమకు సామూహిక సెలవులు మంజూరు చేయాలని ఎంపిడిఓ శేషగిరిశర్మకు బుధవారం మండల పంచాయతీ కార్యదర్శులసంఘం అధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాధవరెడ్డి, కోడిరెక్క శైలజ, పాక రాజశేఖర్‌యాదవ్‌లు మాట్లాడు తూఉ దయం 7గంటల నుండి గ్రామాల్లో ప్రధానమైన పచ్చధనం-పారిశుద్ధ్యం, త్రాగునీటి సౌకర్యం, మొక్కల పెంపకం, నిర్వహణ, అంటువ్యాధుల నియంత్రణలోభాగంగా వ్యర్థాల తొలగింపు, చెత్త సేకరణ, డంపింగ్‌యార్డ్‌ల నిర్వహణ, దోమల నివారణ తదితర ప్రభుత్వ ప్రాధామ్యాల మేరకు విధులనుఎంతో మానసిక వత్తిడిలను అధిగమించి కుటుంబాలకు దూరమై చేయడంతో పాటు సమావేశాలు, సమీక్షలతో



ఉన్నతాధికారుల అదేశాల మేరకు పనిచేస్తున్నప్పటికీఅధికారులు గ్రామసందర్శన సమయంలో తాము అందుబాటులో లేమని, ఉన్నప్పటికీ అయా పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ ప్రత్యక్ష చర్యలకు దిగిసస్పెండ్‌లు చేయడం సరైంది కాదన్నారు. వివిధ కారణాలతో సస్పెండ్ అయిన పంచాయతీ కార్యదర్శుల నాగరాజు, స్వప్నలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రవీందర్‌రెడ్డి, భవానీ, ఝాన్సీ, వీరానాయక్, శ్రీనునాయక్, బంటు మహేష్, శ్రీకాంత్, సైదులు, టంగుటూరి శ్రీను, జగదీష్, మురళీమోహన్, విజయ్‌కుమార్, తహ్లీమ్, లావణ్య, గాయత్రి, సంతోష, కిషన్ తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా టిపిఎస్ఎఫ్ జనరల్ సెక్రటరీ నరేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కోడిరెక్క శైలజ,మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు రామకృష్ణ, సైదానాయక్, మిర్యాలగూడ డివిజన్ పంచాయతీ కార్యదర్శులు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో సస్పెండ్ చేసిన కార్యదర్శులను, తొలగించిన ఓపిఎస్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని,గ్రామపంచాయతీల్లో 9 నెలల నుండి ఖర్చు చేసిన డబ్బులను విడుదల చేయాలని, సామూహికంగా సెలవులు మంజూరు చేయాలన్నారు.



# ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

అక్టోబర్ 1న నిర్వహించనున్న ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకోని బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర ఛాంబర్ నందు ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాలు 2024 పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం అక్టోబర్ 1, 2024న జిల్లా వ్యాప్తంగా నేటి నుండి 5 రోజుల పాటు కార్యక్రమాలను నిర్వర్తించడం జరుగుతుందని పూర్ణచందర్ తెలిపారు. వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకోని సెప్టెంబర్ 26వ తేదిన వయోవృద్ధులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది వారిలో గెలిచిన వారికి బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని సెప్టెంబర్ 27వ తేదిన వయోవృద్ధులకు ఉన్న హక్కుల గురించి అవగాహన కార్యక్రమాలు మారతాన్ వాక్ నిర్వహించడం జరుగుతుంది. సెప్టెంబర్ 28వ తేది నాడు తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం 2007 పైన జిల్లాస్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా సెప్టెంబర్ 29వ తేది నాడు జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో సర్పంచ్‌లకు మరియు గ్రామస్థాయి అధికారులకు తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం 2007 గురించి వయోవృద్ధులకు ఉన్నటువంటి హక్కులు కనీస అవసరాలు అయినటువంటి తిండి భర్త వసతి కల్పించడం గురించి సెప్టెంబర్ 30వ తేదిన గ్రాండ్ పేరేంట్స్ డే అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. అంతేకాకుండా జిల్లాస్థాయిలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఒకటో తేది నందు 10 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై ప్రసంగిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సక్కుబాయి, జిల్లా సీనియర్ సిటిజన్ అసోషియేషన్ అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున్, శ్రీనివాసరెడ్డి, మునగాల నాగిరెడ్డి, భీమనపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మాజి సర్పంచు మోహన్‌రావు గుండెపోటుతో మృతి

గరిడేపల్లి,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఎల్‌బినగర్ గ్రామ మాజి సర్పంచ్ అన్నె మోహన్‌రావు (65)బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. గ్రామంలో ఎంతో ప్రతి విషయంలో ఎంతో చురుకుగా ఉంటు అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి అకస్మాత్తుగా గుండెనొప్పితో చనిపోవటంతో గ్రామంలో విషాదం నెలకొంది. 2001 - 2005 సంవత్సరంలో గ్రామ సర్పంచుగా ఆయన పనిచేశారు. అప్పటివరకు ఎంతో హుషారుగా ఇంటిలోనే ఉన్న మోహన్‌రావు నొప్పుల మాత్రలు తెచ్చు కుంటానని చెప్పి కారులో మిత్రుడు సోమిరెడ్డితో కలిసి నేరేడుచర్లకు వెళ్లి వస్తుండగా కారులోనే అకస్మాత్తుగా గుండెనొప్పి రావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మిర్యాలగూడ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన మాజి ఎంపిపి పయిడిమర్రి రంగనాథ్, మాజి జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, హుజుర్‌నగర్ మాజి మార్కెట్ కమిటి ఛైర్మన్ కడియం వెంకటరెడ్డి,మాజి ఎంపిటిసి కడియం స్వప్న, మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్, మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లుతో పాటు పలువురు మాజి సర్పంచులు, ఎంపిటిసిలు, పలువురు నాయకులు ఉన్నారు.

# జిల్లాలోని పర్యాటక కేంద్రాల సందర్శన

ప్రభాతవార్త, సూర్యాపేట :

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పర్యాటక కేంద్రాల సందర్భనకు వెళుతున్న బస్సులను జండా ఊపి ప్రారంభించిన డిఈఓ బాలు నాయక్, అశోక్ కుమార్, బుధవారం సుర్యాపేట పట్టణంలోని జూనియర్ కాలేజీ నుండి జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి బయలుదేరిన విద్యార్థినీ విద్యార్థులు మన ఊరి ప్రకృతి అందాలు మనం చూసామా జిల్లాలోని చింతలపాలెం మండలంలో గల పులిచింతల ప్రాజెక్టు, పిల్లలమర్రి శివాలయం, దురాశపల్లిలోని లింగమంతుల స్వామి దేవాలయం, నాగారం మండలంలోని ఫణిగిరిలోగల బుద్దిష్ట్ మ్యూజియం, మూసీనది, చివ్వెంల మండలంలోని ఉండ్రుగొండ, మట్టపల్లిలోని లక్ష్మీనారాయణస్వామి దేవాలయం, పాలకీడు మండలంలోని జాన్పాడు దర్గా, హుజూర్నగర్ మండలంలోని బూరుగడ్డలో గల అనంత పద్మనాభస్వామి దేవాలయం, జాజిరెడ్డి గూడెం మండలంలోని అరవపల్లి గ్రామంలో గల లక్ష్మి నరసింహస్వామి దేవాలయం వీటన్నింటిని ప్రపంచ పర్యాటక దినోత్సవ వారంలో భాగంగా పాఠశాల విద్యార్థులను మన జిల్లా చరిత్ర తెలిసే విధంగా పర్యాటక కేంద్రాల సందర్శనకు ది. 25, 26, 27 మూడురోజులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ జిల్లాలోని విద్యార్థులకు ఇట్టి అవకాశాన్ని కల్పించినట్లు డీఈవో అశోక్‌కుమార్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఉండ్రుగొండ సందర్శన అనంతరం తిరిగి వస్తుండగా శ్రీ మేధా జూనియర్ కాలేజ్, నారాయణ జూనియర్ కాలేజ్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, శ్రీనిధి జూనియర్ కాలేజ్, శ్రీలక్ష్మి



వెంకటేశ్వర జూనియర్ కాలేజ్, ఎస్ఆర్‌జూనియర్ కాలేజ్, జూనియర్ కాలేజీలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థులు మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా మన జిల్లాలోని ప్రకృతి అందాలను గతంలో ఎప్పుడు చూడలేదని ఈ అవకాశాన్ని కల్పించినందుకు జిల్లా కలెక్టర్కు వారు అభి నందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రాంతాలు జాగ్రత్తగా సందర్శించాలని ఇక్కడ ఉన్న కోనేరులలో దిగవద్దని మీకు ఎలాంటి అనుమానం ఉన్న ఇక్కడ ఏర్పాటు చేసిన గైడ్‌ని అడిగి తెలుసు కోవచ్చుని జాగ్రత్తగా చూసి తిరిగి వెళ్లాలని కలెక్టర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పి. యాదయ్య, సి.హెచ్.కృష్ణ శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, నవీన్ అధికారులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛతపై విద్యార్థులు తల్లి తండ్రులకు అవగాహన కల్పించాలి

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 25:




పరిశుభ్రతపై విద్యార్థులు వారి తల్లి తండ్రులకు అవగాహనలు కల్పించాలని పర్యావరణ ఇంజనీర్ రవి అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా హాలియాలోని జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తను వేరు చయు విషయాలపై అవగాహన కల్పించారు. హాలియాను స్వచ్ఛ హాలియాగా మార్చి విషయంలో విద్యార్థులు, యువత తమ పాత్రను 100 శాతం పోషించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భవాని, స్కూల్ స్టాఫ్, మున్సిపాల్ సీనియర్ అసిస్టెంట్ సైదులు, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఏపల్లి,గుడిపల్లి మండల విద్యాధికారులుగా బాధ్యతలు స్వీకరణ

-ఉపాద్యాయ సంఘులు,ఉపాద్యాయులు ఘనంగా సన్మానాలు

పెద్దఅడిశర్లపల్లి,సెప్టెంబర్25,ప్రభాతవార్త:



ఉమ్మడి మండలంలో పిఏపల్లి మండల విద్యాధికారిగా ఎ.వెంకటయ్య, గుడిపల్లి మండల విద్యాధికారిగా సముద్రాల శ్రీనిహసులు బుదవారం నాడు మండల విద్యాధికారులుగా బాధ్యతలు స్వీకరించారు,ఈ సందర్భంగా మండలంలోని ఉపాద్యాయులు, పిఆర్‌టియూ,యూటిఎఫ్ సంఘులు వారికి పూలగుచ్ఛలతో స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు, అనంతరం వారు మాట్లాడతూ మండలంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేయందుకు కృషి చేస్తామన్నారు,ఈ కార్యక్రమంలో పిఆర్‌టియూ మండల అద్యక్షులు కె,మున్నా,కార్యదర్శి ఆర్.అనిల్‌కుమార్,పరమేష్ యూటిఎఫ్ మండల అద్యక్షులు చాట్ల వెంకటయ్య,జైపాల్,శ్రీనివాస్ ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ల ఆవిష్కరణ

ప్రభాతవార్త, సూర్యాపేట :



బుధవారం అక్టోబర్ 1న జరగబోయే అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి ఛాంబర్‌లో జిల్లా కోశాధికారి రవికుమార్ జిల్లా సంక్షేమ అధికారి, కె. నరసింహరావు వయోవృద్ధులు వృద్ధుల గౌరవం వారి ప్రేమ శ్రేయస్సు గురించిన వారోత్సవాల పోస్టర్‌ని ఆవిష్కరించటం జరిగినది. 25 సెప్టెంబర్ 2024 నుండి అక్టోబర్ 1 వరకు వారం రోజుల వరకు వివిధ కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గారు చెప్పడం జరిగింది.

తేది. 26.9.2024న వృద్ధాశ్రమాలలోని వయోవృద్దులకు క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాలు

తేది. 27.9.2024న వాకతాన్ ర్యాలీ

తేది. 28.9.2024న తల్లి దండ్రుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 ఆరోగ్య సంరక్షణపై అవగాహన సదస్సు

తేది. 29.9.2024న సర్పంచ్, పంచాయితీ సెక్రెటరీలకు తల్లి దండ్రుల పోషణ మరియు సంరక్షణ చట్టం 2007పై అవగాహన మరియు ఎల్డర్ లైన్ టోల్‌ఫ్రీ నెంబర్ 14567 పై అవగాహన సదస్సు

తేది. 30.9.2024న అంగన్‌వాడి కేంద్రాలలో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహణ

తేది. 01.10.2024న జిల్లా స్థాయి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంతో ముగుస్తుందని జిల్లా సంక్షేమ అధికారి గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వయో వృద్దుల కమిటీ మెంబర్స్ మరియు వయో వృద్ధుల అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు టియస్‌సిఎ జిల్లా అధ్యక్షులు అర్రే రామకృష్ణరెడ్డి, జి.విద్య సాగర్, యస్.డి. హమీద్ ఖాన్, భాస్కర చారి, సుధాకర్, వెంకట్‌రెడ్డి, హుస్సేన్, వినోద్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీఆర్టీయు టీఎస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా పసికర్ల రమేష్

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



పీఆర్టీయు టీఎస్ నల్లగొండ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా కొండ మల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన పీఆర్టీయు టీఎస్ సీనియర్ నాయకుడు పసికర్ల రమేష్‌ను నియమించారు. పీఆర్టీయు టీఎస్ జిల్లా అధ్యక్షులు డీవీఎస్ ఫణికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, రాష్ట్ర బాధ్యుల, ఎంఈవో, ఎంఎస్‌వో రమావత్ నాగేశ్వర్‌రావు సమక్షంలో కొండమల్లేపల్లి మండలాధ్యక్షుడు ఎరుకొండ అంజయ్య, ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ రెడ్డిల ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుండి పీఆర్టీయు టీఎస్ కొండమల్లేపల్లి శాఖను శక్తివంతంగా తయారు చేసిన పసికర్ల రమేష్‌ను నల్లగొండ జిలా్ల అసోసియేట్ అధ్యక్షుడిగా ఎంపికైన పసికర్ల రమేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పీఆర్టీయు టీఎస్ శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పీఆర్టీయు టీఎస్‌శాఖను మరింత బలోపేతానికి కృసి చేస్తానని అన్నారు. కొండమల్లేపల్లితో పాటు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన్నారు. అనంతరం పీఆర్టీయు టీఎస్ ఆద్వర్యంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికైన పసికర్ల రమేష్‌ను శాలువాలతో ఘనంగా సనా ్మనించి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

## సస్పెండ్ చేసిన వారిని విధులోకి తీసుకోవాలి

పెద్దవూర, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శుల సామూహిక సెలవుల అనుమతి కొరకు బుధవారం ఎంపీడీవోకు వినతి అందజేశారు. ఈ వినతిలో నల్లగొండ జిల్లాలో సస్పెండ్ చేసిన కార్యదర్శులను తొలగించిన వారిని వెంటనే విధులోకి తీసుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ జిలా్లలో లేని గ్రామపంచాయతీ స్పెసల్ అడిట్లను, ఎంఎస్ఓలు మాపై చేసి బెదిరింపులు లేకుండా మాకు మంచి వాతావరణం అందరూ ఉద్యోగుల మాదిరి ఎదురుచూసే విధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ అంశాలను సానుకూల దృక్పథంతో పరిష్కరించే వవరకు మా సామూహిక సెలవులు కొనసాగించబడుతాయని పేర్కొన్నారు. వినతి ఇచ్చిన వారిలో విజయ్‌కుమార్, శ్యామ్ సుందర్‌రెడ్డి, ముంతాజ్, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మి, రాధ, మాదవి, సతీష్, మున్నీర్, శివ, శంకర్, పరమేష్, రామకృష్ణ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.